RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 18 పేజీలు: 08 బుధవారం 02 జులై 2025

# ఈ ఘటన దురదృష్టకరం

## మానవత్వంతో సాయం అందించండి





ప్రజా గొంతుక డెస్క్ బాధితుల కుటుంబాలకు మానవత్వంతో సహకరించాల్సిన బాధ్యత పరిశ్రమ యాజమాన్యం మీద ఉందని సీఎం స్పష్టం చేశారుసిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించి 45 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఇంతటి ఘోర ప్రమాదం తెలంగాణలోనే కాదు, తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పటిదాకా జరగలేదన్నారు.ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 147 మంది ఉన్నారని, వారిలో 57 మంది సురక్షితంగా బయటపడ్డారని అధికారులు తెలిపినట్లు సీఎం చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో రెస్క్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం అందించాలని కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ అంశంపై ప్రభుత్వం తరఫున మంత్రులు ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించనున్నారని చెప్పారు.తీవ్రంగా గాయపడి తిరిగి పనులు చేయలేని స్థితిలో ఉన్న బాధితులకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించినట్లు సీఎం తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని చెప్పారు.

## నేతన్నలకు సర్కార్ భారీ గుడ్ న్యూస్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు భారీ గుడ్ న్యూస్ తెలిపింది. చేనేత కార్మికులకు సంబంధించిన రూ.33 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ట్రంప్ కు ఎలాన్ మస్క్ ఫైనల్ వార్నింగ్

ప్రజా గొంతుక డెస్క్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన పన్ను, వ్యయ బిల్లును టెక్ దిగ్గజం ఎలోన్ మస్క్ తీవ్రంగా తప్పుబట్టారు. దీన్ని సెనేట్ ఆమోదిస్తే అమెరికా పార్టీ అనే కొత్త రాజకీయ సంస్థను ప్రారంభిస్తామని మస్క్ ప్రకటించారు. తుది ఓటింగ్‌కు ముందు నిన్న సెనేట్ ఈ బిల్లుపై చర్చించిన సందర్భంగా మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ బిల్లుపై ముందునుంచీ వ్యతిరేకంగా ఉన్న మస్క్.. ట్రంప్ కు దూరం కావడానికి గల కారణాల్లో దీన్ని కూడా ఒకటిగా భావిస్తున్నారు.





## తెలంగాణకు శాపంగా మారిన బీఆర్ఎస్ నిర్ణయాలు

ప్రజా గొంతుక డెస్క్ కేసీఆర్, హరీష్ రావుల దగ్గరే తొమ్మిదిన్నరేళ్ల పాటు నీటి పారుదల శాఖ ఉంది.. వాళ్ళ మీద పెట్టిన నమ్మకం వమ్ము చేశారు.. వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకి గుది బండలాగా మారింది.. నికర జలాల మీద కేటాయింపుల్లో స్పష్టత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.గోదావరిని పూర్తిగా వాడుదామంటే నీళ్ల కేటాయింపు సమస్య, నిధుల సమస్య వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ చెప్పున్న అబద్ధాలు.. మీరు జనంలోకి తీసుకెళ్లాలి అని సూచించారు. నదులు పునరుజ్జీవం కోసం కాదు.. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. అందుకు ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.. ఫామ్ హౌస్ లో ఉండి క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు.

## నిరుద్యోగ భృతిపై సీఎం ప్రకటన




ప్రజా గొంతుక డెస్క్ తూర్పుగోదావరి జిల్లా ప్రజావేదికలో నిరుద్యోగ భృతిపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. నిరుద్యోగ భృతికి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు.2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి పథకం అమలు చేస్తామని ప్రకటించింది. అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు నెలకు 3 వేల రూపాయలు ఇస్తామంది. చదువు పూర్తయి ఉద్యోగం లేని వారికి నిరుద్యోగ భృతి ఇచ్చే అవకాశం ఉంది. ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాల్లో 3వేలు చొప్పున జమ చేయనుంది సర్కార్.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 02 జులై 2025



# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం....

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జూలై:01శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం....ఇన్ ఫ్లో 1,00,085 క్యూసెక్కులుఔట్ ఫ్లో : 30,276పూర్తి స్థాయి నీటిమట్టం : 885 అడుగులుప్రస్తుతం : 874.30 అడుగులుపూర్తి స్దాయి నీటి నిల్వ : 215.7080 టీఎంసీలుప్రస్తుతం : 160.5282 టీఎంసీలుకుడి,ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో ప్రారంభమయ్యిన విద్యుత్ ఉత్పత్తి.



# తొలి ఏకాదశి సందర్భంగా లొద్ది మల్లయ్య దేవస్థాన దర్శనం కోసం అటవీ అనుమతి కోరిన భజరంగ్ దళ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- భజరంగ్ దళ్ అచ్చంపేట శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు లొద్ది మల్లయ్య దేవస్థాన దర్శన నిమిత్తం అటవీ అనుమతి కోసం నాగర్‌కర్నూల్ డీఎఫ్ఓ రోహిత్ గోపిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భజరంగ్ దళ్ అచ్చంపేట ప్రముఖ్ శివ చంద్ర మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి పర్వదినాన లొద్ది మల్లయ్య దేవస్థాన దర్శనం చేయడం ఈ ప్రాంత ప్రజలకి అనాదికాలంగా వస్తున్న సంప్రదాయం. ఈ ఏడాది కూడా జూలై 6వ తేదీన జరగనున్న తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు దర్శనం చేసుకునేందుకు అటవీ అనుమతులు ఇవ్వవలసిందిగా డీఎఫ్ఓని కోరాం" అని తెలిపారు.డీఎఫ్ఓ రోహిత్ గోపి స్పందిస్తూ, భక్తుల భావాలను గౌరవించి ఒక రోజు అనుమతి ఇవ్వనున్నట్టు తెలిపారు. అయితే, ఈ అనుమతి కేవలం ఈ ప్రాంత ప్రజలకు మాత్రమే వర్తిస్తుందని, పర్యాటకులకు మాత్రం అనుమతి లేదని స్పష్టం చేశారు. అభయారణ్యంలో ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, చెట్లు నరికి, జంతువులకు హాని కలిగించకుండా జాగ్రత్తగా దర్శనం జరుపుకోవాలని సూచించారు. అలాగే, అభయారణ్యంలో ప్లాస్టిక్ వినియోగం నిషేధించబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ నాయకులు చందులాల్ చౌహాన్, శివాజీ నరేష్, తిరుపతి, అజయ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

## అచ్చంపేటలో ఏఐటీయూసీ ఉద్యమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- జూలై 9న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ అచ్చంపేట నియోజకవర్గ సమితి పిలుపునిచ్చింది. ఈ మేరకు అచ్చంపేట ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభు, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ దేవికి సమ్మె నోటీసులు అందజేశారు.సమ్మె నోటీసు అందజేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లేష్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పెర్ముల గోపాల్ మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలలో చేసిన మార్పులను తీవ్రంగా ఖండించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను కాలరాశారని, రోజుకు 12 గంటలు పని చేయాల్సిన నిబంధనలను తప్పనిసరి చేయాలని చూస్తుందని వారు విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, అచ్చంపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల జీతాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే బస్టాండ్‌లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం అందించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, హెల్త్ కార్డులు కల్పించి పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు ఎండి బషీర్, హాస్పిటల్ కార్మికులు కాశమ్మ, బాలమణి, చెన్నమ్మ, చంద్రకళ, శ్రీదేవి, బాల్లింగమ్మ, తిరుపతమ్మలతో పాటు బస్టాండ్ కార్మికులు నిరంజన్, అమ్మజ్యోతి, రజిత, బాలమ్మ, రాములమ్మ, యాదమ్మ, శారద, ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగంలో దళారి వ్యవస్థను నిర్మూలించాలి అడ్వకేట్ రాయలింగు మోతే

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల మంగళవారం సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ రాజలింగు మోతే . ప్రపంచ వ్యవసాయ దినోత్సవ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో అన్నదాతలు ముఖ్యంగా సన్నకారు రైతులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు కొనుగోలు దారుల నడుమ దళారీ వ్యవస్థను నిర్మూలించనంతకాలం ప్రయోజనం ఉండదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు ఆహార భద్రతను కలిగించినా, రైతులకు మాత్రం ఆదాయ భద్రతను ప్రభుత్వాలు ఇవ్వలేక పోతున్నాయని అన్నారు ప్రజా పంపిణీ వ్యవస్థకు అవసరమైన సరుకులను రైతుల నుంచి ప్రభుత్వం కనీస మద్దతు ధరలతో కొనుగోలు చేయాలన్నారు. అవసరమైతే ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రత్యేక యంత్రాంగంగా నెలకొల్పాలన్నారు.ఈ క్రమంలో వ్యవసాయ రంగంలో దళారు వ్యవస్థను నిర్మూలించేందుకు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కుమ్మం సురేందర్, కలువల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జులై 4న ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభను ఘనవైభవంగా నిర్వహిద్దాం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ కొండేటి మల్లయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జులై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే బహిరంగ సభను అద్భుతంగా విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అచ్చంపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం కూడా ఏర్పాటు చేయబడుతుంది. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారు. అన్నీ గ్రామాల పార్టీ నాయకులు, కమిటీలు, అనుబంధ సంఘాల సభ్యులు జులై 4న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయడంలో తమ పూర్తి సహకారం అందించాలని కోరారు.అలాగే మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సోమ్లా, రాఘవులు, ఖాదర్, బాబా, బాలరాజ్, ఐఎన్టియుసి అధ్యక్షులు మహబూబ్ అలీ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు గడుస్తున్న దళితుల బతుకులు మారలేదు

## మారుపాక అనిల్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి డి హెచ్ పి ఎస్ దళిత హక్కుల పోరాట సమితి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం హాజీపూర్ మండలం గుడి పేటలో దళిత హక్కు పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి ఒక్క అర్హులైన దళిత కుటుంబానికి 12 లక్షలు రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుపరచడంలో విఫలమైంది గత ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దాదాపు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్ళించింది నేటి ప్రభుత్వం ఇప్పటికైనా సబ్ ప్లాన్ నిధులు ఇతర రంగాలకు దారి బల్లించకుండా దళితులకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు భూమిలేని దళితులందరికీ భూమి కేటాయించాలి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో దళితులకు భూ పంపిణీ చేశారు ఆ భూములు నేడు బడా భూస్వాముల చేతుల్లోకి వెళ్లిపోయయి ఇప్పటికైనా గతంలో దళితులకు పంచిన భూములను మళ్లీ సర్వే చేసి భూమిలేని దళితులకు భూ పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని పెంచాలిప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి నేడు దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగాన్ని సర్వనాశనం చేసి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు ఇప్పటికైనా ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలుపరచాలని కోరారు దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో దళితుల పైన హింస హత్యలు అత్యాచారాలు దోపిడీలు రెట్టింపు స్థాయిలో జరుగుతున్నాయి కావున దళితులకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయంకొరకు, కుల వివక్షత కుల నిర్మూలన కొరకు, ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో
డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, జాతీయ సమితి సభ్యులు బోయిని అశోక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే రాజారత్నం, జిల్లా ఉపాధ్యక్షులు మారుపెల్లి రవి, జిల్లా సహాయ కార్యదర్శి గజ్జల తిరుపతి, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, నాయకులు ఐత అబ్రహం, ఐత ఏలియా, పొనగంటి యోసేపు, తదితరులు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా రాడ్ బెండింగ్ నూతన ఎన్నిక ఏర్పాటు..

## అధ్యక్షుడు. మాగీ లక్ష్మణ్. ఉపాధ్యక్షులు గొర్రెపాటీ ఉపేందర్ ఎంపిక.



తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్ తిరుమలాయపాలెం మండలం. వివిధ గ్రామాలలో పనిచేస్తున్న రాడ్ బైండింగ్ వర్కర్లు మంగళవారం . మండల పరిధిలోని. హస్నాబాద్ గ్రామం అంబేద్కర్ విగ్రహం ముందు. సమావేశమై అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికలో. అధ్యక్షుడిగా.హస్నాబాద్ గ్రామానికీ చెందినా మాగి లక్ష్మణ్, ఉఅధ్యక్షులు గా. బచ్చోడు గ్రామనికి చెందిన.గొర్రెపాటి ఉపేందర్ (ఆటో).. లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా. అధ్యక్షడు ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ. మాపై ఎంతో నమ్మకంతో రాడ్ బైండిగ్. కార్మికులు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా పదవీ ఇవ్వడం సంతోషకరమని. హర్షవ్యక్తం చేశారు, ఒక ఇల్లు కట్టాలంటే. రాడ్ బైండింగ్ కావాలని, ఇల్లు నిలబడాలంటే రాడ్ బెండింగ్ఎంతో. అవసరమని. అలాంటి పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న. సమస్యలను తీర్చడంలో ముందుంటామని. ఈ సందర్భంగా కార్మికులకు వారు హామీ ఇచ్చారు. రాడ్ బైనింగ్ అంటే. మొదట పిల్లర్ నుండి. పదుల సంఖ్యల అంతస్తులకి రాడ్ బైనింగ్ చేయడం ఎంత కష్టం. గుర్తు చేశారు. వేసవి కలంలో భవనాన్ని. నిర్మించాలంటే స్లాప్ పైన రాడ్ బైండింగ్ చేస్తున్నప్పుడు ఓవైపు పైన బానుడు కింద రాడ్ల వేడికి కార్మికులు ఎంత అల్లాడిపోతారో అది ఒక రాడ్ బైండింగ్ కార్మికుడికి మాత్రమే తెలుసు అని.అవేంద వ్యక్తం చేశారు.. కావున భావనలు కడుతున్న నిర్వాహకులు యజమాన్యులు. మా కష్టాన్ని గమనించి. పనికి తగ్గట్టుగా కార్మికులకి. పని వేతనాలు చెల్లించాలని వారు కోరారు.మండుటెండలో. ఎంత చలిలోనైనా, ఎంత వానలు కురుస్తున్న ఒప్పుకున్న సమయానికి భవనాలను పూర్తి చేయడం కోసం కార్మికులు తీవ్రా కష్టాలు పడతారని గుర్తు చేసుకున్నారు, అనంతరం పని ఇది విధానాలు తెలియాజేశారు, మరియు ప్రతి మొదటి తేదీని సెలవ దినంగా. ప్రకటిస్తున్నట్లు తెలిపారు.. యూనియన్. కట్టుబాట్లు అతిక్రమించిన వారి పైన కఠిన చర్యలు. మరియు 5000రూపాయలు జరిమానా విధించడం జరుగుతుంది అని ఈ సందర్భంగా వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో. రైడ్ బైమిగ్ వర్కర్. మాజీ అధ్యక్షులు గొర్రెపాటి.రవి, నందిపటి ఉపేందర్, మాజీ ఉప అధ్యక్షులు.బాబు, మరియు కార్మికులు, పాల్వాయి యల్లయ, గొర్రెపాటి.యాకయ్య,మాగి నరేష్, మాగి వెంకటేష్, గొర్రెపాటి లింగరాజు, నదిపాటి గురువయ్య,మాగి డిల్లిపు, నందిపాటి సతీష్,అంగిరేకుల రమేష్, గొర్రెపాటి యుగంధర్, నందిపాటి. మహేష్, గొర్రెపాటి మహేష్,( బిల్లా) గంటా వెంకన్న, గొర్రెపాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు,



# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన..

### తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి గంగా భవాని

((ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జూలై:01

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన..... తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి గంగా భవానిఇటీవల ప్రమాదానికి గుర్రై,శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని......తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకట రెడ్డి గంగాభవాని పరామర్శించి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

# భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో పరిగి బస్టాండ్ లో రాస్తారోకో

### గోవింద్ నాయక్ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)పరిగి నియోజకవర్గంలో బస్టాండ్ కూడలిలో భారత్ ముక్తి మోర్చా, జాతీయ ఓబీసీ మోర్చా బుద్దిస్ట్ ఇంటర్నేషనల్ నెటవర్క్ మన్యావర్ వామన్ మేశ్రమ పిలుపు మేరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 19 1ఏ ఆర్టికల్ 19 1 బి ప్రకారం రాజ్యాంగభద్ధంగా రాస్తారోకో బంద్ నిర్వహించడం జరిగింది ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం పీపల్స్ రిప్రెసెంటేషన్ యాక్ట్ 1951 ప్రకారం ఫ్రీ ఫైర్ ట్రాన్సపేరెంట్ పరదర్శకమైన ఎన్నికలు నిర్వహించాలి కానీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా 1989 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎం మిషన్ లను తీసుకొచ్చి ఓట్లను దొంగ్గాలిచేపని చేశారు ఈవీఎం మిషన్ తీసుకోరావడానికి బీజేపీ సహకరించింది ప్రజా స్వమ్యాని హత్య చేయడంలో ఎన్నికల సంఘం ముఖ్య పాత్ర వహిస్తుంది దేశంలో జరుగుతున్నా అన్ని అనర్థలకు ముఖ్య కారణం ఈవీఎం మిషన్ కాబట్టి ఈవీఎం బ్యాన్ చేసి బ్యాలేట్ పేపర్ ద్వారా ఎన్నికలు,నిర్వహిచాలని,ఓబీసీ మరియు అన్ని కులాల కులగణన చేసి మండల్ కమిషన్ ను పూర్తిగా అమలు చెయ్యాలి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా కూడా బీజేపీ కాంగ్రెస్ ఓబీసీ లకు జనాభా లెక్కలు చెయ్యకపోవడం చాలా దురదుష్టకారం అని అన్నారు,బీహార్ లోని బౌద్ధ విహారను బ్రాహ్మణులూ ఖాళీ చెయ్యాలి బుద్దిస్ట్ బిక్కు లకే అప్పగించాలని మద్దతుగా బంద్ నిర్వహించడం జరిగింది,రాజ్యాంగ వ్యతిరేక వాక్ బోర్డ్ బిల్లు ను ఉపసంహారించుకోవాలి బీజేపీ ప్రభుత్వం,బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అనుచ్చితంగా వాక్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పైన రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని అన్నారు ఈ దేశంలో ఈవీఎం మిషన్ ను చూసుకొని అహంకారంతో బీజేపీ ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక పనులు చేస్తున్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో,తెలంగాణ ఉద్యమా కారులు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, జిల్లా దళిత సంఘం నాయకులు రాములు, బహుజన సేన జిల్లా అధ్యక్షులు వెంకట్, వ్యవసాయకార్మిక సంఘం దోమ మండల ఉపాధ్యక్షులు సత్తయ్య, కార్యదర్శి రఘురామ్, ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, జీవీఎస్ జిల్లా నాయకులు ఉద్యమా కారుడు శ్రీను నాయక్, గణేష్, వినోద్, ఎల్ హెచ్ పి ఎస్ దోమ మండల కార్యదర్శి వి. పాండు నాయక్, జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, బాబు, తదితర సామజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# నాల్గవ తరగతి ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం జిల్లా అధ్యక్షులు గీట్ల సుమిత్



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సర్వ సభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు గీట్ల. సుమిత్ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్నా సమస్యల పైన మరియు ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సినబకాయి బిల్లుల మంజూరు , ఆరోగ్య కార్డులను పూర్తి స్థాయిలో మంజూరు చేయాలనినాల్గవ తరగతి ఉద్యోగులకు ప్రతి2 సంవత్సరాలకు ఒకసారి పదోన్నతులు కల్పించాలనే ప్రభుత్వం జీఓ జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వన్నీ కోరుతూ ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గీట్ల. సుమిత్ మాట్లాడుతూజిల్లా లోని మండల స్థాయి అధికారులు కొందరు నాల్గవ తరగతి ఉద్యోగుల పై అనుచిత పదాలు ,దురుసుగా ప్రవర్తిస్తున్నారని ,క్రింది స్థాయి ఉద్యోగులపై ఇలా ప్రవర్తించడం సరైనది కాదని, అలాంటి సందర్భాలు ఎదురైతే జిల్లా సంఘానికి తెలియజేస్తే పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకొన్ని వెళ్లి న్యాయం జరిగే వరకు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఎల్లపుడు ముందుగా ఉండి పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమములో గౌరవ అధ్యక్షులు తిరుపతి, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీలత, కోశాధికారి సుజాత,సునీత, శేఖర్, ముంతాజ్ అలీ ఖన్,శ్రీనివాస్, వెంకటేష్, సతీష్, శోభ తదితరులుపాల్గొన్నారు.



### జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా భవాని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో

# బాల సదన్‌లో మెగా హెల్త్ క్యాంప్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట -: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం భవాని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ ప్రశాంత్ నాయక్ నేతృత్వంలో అచ్చంపేటలోని బాల సదన్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల సదన్ విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఎదుగుదల, పోషకాహార స్థితిగతులపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందులను పంపిణీ చేయడంతో పాటు, వారందరికీ పండ్లు కూడా అందజేశారు. ఈ సందర్భంగా డా. ప్రశాంత్ నాయక్ మాట్లాడుతూ %-% "పిల్లల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో శ్రద్ధ చూపాలి. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరం," అని అన్నారు. భవాని హాస్పిటల్స్ తమ సామాజిక బాధ్యతను నెరవేర్చడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందని, ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపడతామని తెలియజేశారు.ఈ హెల్త్ క్యాంప్ నిర్వహణలో భవాని హాస్పిటల్స్ సిబ్బందిలో సురేష్, అజయ్, అంజి, రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ టస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలో నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ గాంధీజీ విద్యా సంస్థ చైర్మన్ టస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం గాంధీజీ విద్యాసంస్థల యందు 30 మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మా జీవితం ఉన్నంత వరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా ఉచిత నిత్యవసర సరుకులు పంపిణీతో పాటు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజుతో విద్యను అందిస్తున్నామని ఆయన తెలిపారు .రెండు సంవత్సరముల కొరకు ప్రతి నెల 30 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని గాంధీజీ ఫౌండేషన్ ఆశయ సమితి కోడి శ్రీనివాస్ తెలిపారు.




# తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారు...!

### ..మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు.మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శశికాంత్ రెడ్డి,డాక్టర్ సురేందర్,డాక్టర్ అనిల్,డాక్టర్ సృజన, డాక్టర్ ఉదయ్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ బెక్కం తిరుపతి,ఆర్.ఎం.పి మండలోజు శ్రీనివాస్ లను సాల్వాల,మెమోటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్ల నిస్వార్థ,అమూల్యమైన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అనంతరం నూతన లయన్స్ క్లబ్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జెండా ఆవిష్కరించి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే, చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా రాయికల్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగస్తులను, చార్టెడ్ అకౌంటెంట్లను సాల్వాల,మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,ప్రధాన కార్యదర్శి బొడగం అంజిరెడ్డి రెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి,ఉపాధ్యక్షులు వాసం స్వామి,మాజీ జడ్ సీలు బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్, కాటిపెల్లి రామ్ రెడ్డి,మాజీ అధ్యక్షులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొమ్ముల ఆదిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు వాసం ప్రసాద్,కటుకం కళ్యాణ్,నిమ్మల వెంకట్ రెడ్డి,కట్ల నర్సయ్య,కనపర్తి శ్రీనివాస్,జిల్లాల సూర్యం,మోర రామ్మూర్తి,బాలే నిఖిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో, సైన్స్ లో ప్రాక్టికల్ క్లాసెస్ ద్వారా విద్యాబోధన

((ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూలై:01



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా స్థానిక కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులకు బోధించిన పాఠాలు సులభంగా అర్థమయ్యే విధంగా, సైన్స్ లో ప్రాక్టికల్ క్లాసెస్ ద్వారా విద్యాబోధన జరిగింది. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలు సులభంగా అర్థమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ట్రేడర్ల యజమానులతో ప్రత్యేక అధికారి జగన్నాథరావు సమావేశం

వలిగొండ జులై 1 ప్రజా గొంతుక ప్రతినిధి



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు మెటీరియల్ సప్లై చేయుటకు మార్కెట్ ధరకు కాకుండా పేదవాళ్లు కట్టుకునే ఇండ్లకు తక్కువ ధరపై సప్లై చేయాలని మరియు మేస్త్రీలకు తక్కువ ధరకే నిర్మాణం చేయాలని మండల ప్రత్యేక అధికారి జగన్నాధ రావు ఆదేశించారు మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జితేందర్ రెడ్డి ఎంపీ ఓ.కేదేశ్వర్ వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ హౌసింగ్ ఏఈ పంచాయతీరాజ్ కార్యదర్శులు మేస్త్రి సంఘం ప్రతినిధులు ట్రేడర్ల.యజమానులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 02 జూలై 2025

# ఇచ్చిన మాట నిలబెట్టుకొని నెరవేర్చాలి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీలో మాజీ మంత్రి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద 31 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. ఎన్నికల సమయంలో ప్రజల చేతుల్లో తులం బంగారం చూపించిన కాంగ్రెస్ నాయకులు %-% ఇప్పుడు ఆ హామీ ఏమయ్యిందో చెప్పాలి. ఆనాటి ముఖ్యమంత్రి మేనమామ లాంఛనంగా లక్ష రూపాయల చెక్కులు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు లక్ష రూపాయి చెక్కుతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి. నిబంధనల పేరుతో సామాన్య ప్రజల కలలు చెదగకూడదు," అని ఎమ్మెల్యే విమర్శించారు."రూపాయి రూపాయి దాచుకుని ఆడపిల్ల పెళ్లి చేసే తల్లిదండ్రులు ప్రభుత్వానికి ఎదురుచూస్తుంటే, వారిని నిరాశపరచడం దుర్మార్గం. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే, మాట నిలబెట్టుకోవడమే అసలైన పాలన," అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సురసాని సురేందర్ రెడ్డి,గంగాపురం లక్ష్మినర్సింహ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,సీనియర్ నాయకుడు కాకి దశరథ ముదిరాజ్,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు లచ్య నాయక్,నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్,సురసాని శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచులు రామకృష్ణ రెడ్డి,శ్రీనివాస్,గోపాల్ రెడ్డి,నరేందర్ గౌడ్,చంద్రశేఖర్,భూపాల్ రెడ్డి,జంగయ్య,మస్కు బాబు,సదానంద్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు ఇందిరా దేవేందర్,సురేష్, రాములు,మాజీ డైరెక్టర్లు ప్రకాష్ రెడ్డి,దేవీలాల్ నాయక్,పారిజాతం,యూత్ వింగ్ ,ఎస్సీ సెల్,సోషల్ మీడియా,మైనారిటీ,కార్మిక,స్పోర్ట్స్ విభాగం అధ్యక్షులు తాళ్ల కార్తీక్,సామయ్య,దీక్షిత్ రెడ్డి,మహ్మద్ ఆలీ,నవీన్ కుమార్,వెంకటేష్ పార్టీ నాయకులు సురసాని సుదర్శన్ రెడ్డి,శంకరి తిరుపతయ్య,తేజ నాయక్,అంజయ్య,వెంకటేష్ గౌడ్ ,నర్సింహా,రామకృష,ఉదయ్,హనుమంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి,అశోక్,అరుణ్,గణేష్ గౌడ్,వినోద్ నాయక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేదం బక్కని రవి మాదిగ

మాణిక్యమ్మ గూడా గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మాణిక్యమ్మగూడ గ్రామంలో...జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి.కులాలుగా చైతన్యం కావాలి - సమూహంగా ఏకం కావాలి.ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్రబిందువు. జాతిని నడిపించాం.. గెలిపించాం ఇగ సమాజాన్ని నడిపిద్దాం.. రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దాం.ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అన్నారుమహేశ్వరం మండల పరిధిలోని మాణిక్యమ్మగూడ గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మాజీ అధ్యక్షుడు జంగన్న మాదిగ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఎమ్మార్పీఎస్,మాణిక్యమ్మగూడ గ్రామ కమిటీ. గ్రామ అధ్యక్షులు: జెన్నపల్లి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు:- వడ్డేమోను ప్రవీణ్ మాదిగ ప్రధాన కార్యదర్శి:వడ్డేమోను అనిల్ మాదిగ అధికార ప్రతినిధి: జెన్నేపల్లి ప్రవీణ్ మాదిగ కార్యదర్శి:- మధు ప్రశాంత్ మాదిగ,ప్రచార కార్యదర్శి: జెన్నపల్లి మణికంఠ మాదిగఎమ్మెస్ ఎఫ్ గ్రామ కమిటీఅధ్యక్షులు :- జెన్నపల్లి ప్రశాంత్ మాదిగ,ఉపాధ్యక్షులు:- ఎర్ర రవికాంత్ మాదిగ,అధికార ప్రతినిధి: మధు కళ్యాణ్ ఎంఎస్పి గ్రామ కమిటీఅధ్యక్షులు:- జెన్నపల్లి యాదయ్య మాదిగ ఉపాధ్యక్షులు: మేటి కుమార్ మాదిగ మరియు అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జెన్నపల్లి జంగయ్య మాదిగ, వడ్డేమోను దావీద్ మాదిగ, జెన్నపల్లి రాజు మాదిగ, వడ్డేమోను ప్రదీప్ మాదిగ, వడ్డేమోను ప్రవీణ్ మాదిగ, జెన్నపల్లి మహేందర్ మాదిగ, జుట్టు యాదయ్య మాదిగ , జెన్నపల్లి శ్రీధర్ మాదిగ, జెన్నపల్లి కృష్ణ మాదిగ, జెన్నపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సద్దలోని పల్లి గ్రామ పొగాకు రైతులకు న్యాయం చేయండి..


కంపెనీ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్, మల్దకల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి వినతి పత్రం,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 1 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామ పొగాకు రైతులకు శ్రీ పొగాకు కంపెనీ ఎంప్లాయిస్ వారు నవంబర్ నెల 2024లో చివరలో ముకేనా భారత్ సురేందర్ వీరు మా గ్రామానికి వచ్చి మేము పెద్ద పొగాకు బాగా దిగుబడి వస్తుందని అని చెప్పి ప్రతి పొగాకు బెలూన్లను చేస్తాం అలాగే నలుక పొగాకు కూడా కొంటాం అని చెప్పడం జరిగింది. ఈ పొగాకు మన ఏరియాలో లేదు అని రైతులు అడగగా మేము తిరుపతి నుంచి తెస్తాము అని చెప్పి ఒక ఎకరానికి ఒక మూట లేదా రెండు మూటలు 7000 రూపాయలు వసూలు చేయడం జరిగింది. మరియు ఒక పొగాకు బెలూన్లను, 18000 మరియు 19000 రేటు కొనుగోలు చేస్తాం ఇంకా కూడా ధర పెరుగుతుంది అని చెప్పడం జరిగింది. మా గ్రామంలో కొన్ని పొగాకు బెలూన్లను, అవి గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనుక్కోవడం లేదు రైతులు ఆందోళన చెందుతున్నారు. మరియు ఒక పొగాకు 30 రూపాయల నుండి 40 రూపాయల వరకు కూలీలు పెట్టుకొని కూటియ్యడం జరిగింది. ఒకొక్క కూలి మనిషికి 30 నుండి 50 రూపాయల వరకు పొగాకు తోరణాలు కూలీలు పుడతారు మరియు ఒక ఎకరానికి ?4,0000 నుంచి 50 వేల రూపాయల వరకు ఖర్చు ఆవింది రైతులకు, వారి యొక్క వైట్ వర్గం ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించి 5,320 రూపాయలు పట్టుకొని, మిగిలిన బ్యాలెన్స్ రైతు అకౌంట్ కు వేస్తున్నారు. కంపెనీ యజమాని సునీల్ గారితో చరవాణి ద్వారా మాట్లాడి వ్యాపారులు దళారులు అంత కలిసి రైతులనునిండా ముంచేస్తున్నారు. వారం రోజులు పొగాకు బెలూన్లను కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున, కంపెనీ ముందర నిరాశన చేస్తాము అని హెచ్చరించారు. పొగాకు బెంగుళూరులను వెంటనే కొనుగోలు చేయాలని కోరడమైనది. నోట్: భారత్ మొబైల్ నెంబర్ : 799 7678 118, నువ్వు కన్నా మొబైల్ నెంబర్: 9676 7462 75, సురేందర్ మొబైల్ నెంబర్: 6281 2094 72, జితేందర్ జిపిఐ 9 6 5 2 5 6 5 7 9, రవి జిపిఎల్ 9866307819. తమ విధేయులు సద్దలోని పల్లి గ్రామ రైతులు పొగాకు కంపల్సరీ కొనుగోలు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు. నేడు మల్దకల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై గారికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సద్దలోనిపల్లి గ్రామ పొగాకు రైతులు కోరారు.

# చండూరు మున్సిపల్ చైర్మన్ భవనం కూల్చివేసిన మున్సిపల్ అధికారులు:

ఈ భవనానికి అనుమతులు లేకపోవడంతో కూల్చివేశాం మున్సిపల్ కమిషనర్ ఎస్ .మల్లేశం.
(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



చండూరు మున్సిపల్ లో మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ, వెంకన్న కు చెందిన నిర్మాణంలో ఉన్న భవనాన్ని అనుమతులు లేకపోవడం వల్ల కూల్చివేస్తామని చండూరు మున్సిపల్ కమిషనర్ ఎస్ .మల్లేశం అన్నారు. మంగళవారం పోలీసు బందోబస్తులో ఈ భవనాన్ని కూల్చివేయడంతో ప్రజలు అవ్వక్కయ్యారు .ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ, మునిసిపాలిటీలో మరో ఇంటి నిర్మాణం కూడా అనుమతులు లేవని కూల్చివేతకు అనుమతి రాగానే తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎవరైనా సరే మున్సిపాలిటీలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. తాజా మాజీ చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ, వెంకన్న మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యే నా ఎదుగుదలను ఓర్వలేక నామీద కక్షగట్టి నా భవనాన్ని కుల్చివేశారని ఆయన అన్నారు . తన పక్కనున్న ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన గృహ నిర్మాణానికి అనుమతి తెచ్చుకోకపోవడంతో అక్రమంగా వ్యాపార సముదాయాలు నిర్మిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాని విమర్శించారు. నేను ఒక బీసీ నాయకుడిని కాబట్టి నామీద కక్ష సాధింపు చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. ఇక్కడ రోడ్డును 40 ఫీట్లకు అధికారులు నిర్ణయించగా, నేను అను చంద్రకళ వెంకను మాత్రం 43 ఫీట్లు దూరంలో నా భవనాన్ని నిర్ణయించుకుంటున్నానని తెలిపారు .నా భవనాన్ని కూల్చి వేయడం సరైనది కాదని ప్రభుత్వాన్ని విమర్శించారు .మునిసిపల్ కేంద్రంలోని ఉన్నప్పటికీ నాకు ఎలాంటి సమాచారం లేని ఇవ్వకుండా అక్రమంగా నా భవనాన్ని కూచివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చండూరులో నిర్మిస్తున్న రోడ్డు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని అంతా ఒకేలా నిర్మించాలని అధికార పార్టీ నాయకులకు కమిషన్లు ఇస్తే తక్కువ వెడల్పురోడు నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు .నాకు జరిగిన అన్యాయాన్ని చండూరు ప్రాంత ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు నేను న్యాయం కోసం కోర్టును సాంప్ర దించ నున్నట్లు వారు తెలిపారు. నేను ఈ ప్రాంతం కోసం పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ వాళ్ళ సమస్యల పరిష్కారం కోసం నా ప్రాణం ఉన్నంతవరకు నా వంతు కృషి చేస్తానని నాకే ఈ పరిస్థితి సామాన్య పేద ప్రజల పరిస్థితి ఏంటని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విమర్శించారు.

# ఎమ్మార్పీఎస్నూతనగద్దె నిర్మాణానికై భూమి పూజ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 1 :



మెదక్ జిల్లా, శివంపేట మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన గద్దె నిర్మాణం కొరకు భూమి పూజ చేసి ముగ్గు పోసుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెద్దకొల్ల లింగం మాదిగ ఆధ్వర్యంలో గద్దెనిర్మాణ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మెదక్ జిల్లా ఇన్చార్జి బొజ్జ సైదుల్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఎస్సీల ఏబిసిడి వరికరణ సాధించి 31 సంవత్సరంలో అడుగుపెట్టబోతున్న సందర్భంగా జులై 7న మండల కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీలను అన్ని కుల సంఘాలను కలుపుకొని ఎస్సీ,ఎస్టీ, బీసీ ముస్లిం అగ్రవర్ణ పేదలను అందర్నీ కలుపుకొని డప్పుల ర్యాలీతో డప్పుల సప్పుడుతో ఈ జెండా పండుగ జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగింది.జిల్లా సీనియర్ నాయకులు శెట్టిపల్లి కొమ్ము రేకుల,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి,ఎర్ర పోచయ్య మండల సీనియర్ నాయకులుఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులుబొడ్డు కుమార్, బండెల శంకర్, మండల నాయకులు పెద్దకొల్ల నర్సింలు,రెడ్డిపల్లి రమేష్,చింతకింది బిక్షపతి,చింతకింది పోచయ్య,ఏదుల్లాపూర్ సురేష్,కట్ట మహేష్,చిన్న గొట్టిముక్కుల లింగం,మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సత్కారం -

ప్రజా గొంతుక న్యూస్ జూలై 1 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో



డాక్టర్స్ డేను పురస్కరించుకొని కార్పొరేషన్ పరిధిలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది ఆరోగ్యధికారి డాక్టర్ ఈ. రామును ఘనంగా సత్కరించారు. వైద్య సేవలకు ఆయన చేస్తున్న కృషిని గుర్తించి, సిబ్బంది ఆత్మీయంగా కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించారు.ప్రతి సంవత్సరం జూలై 1న జరుపుకునే డాక్టర్స్ డే సందర్భంగా, వైద్యుల అకుంఠిత సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో జరిగిన ఈ వేడుకలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్ రాము పట్ల తమ గౌరవాన్ని, కృతజ్ఞతలను తెలియజేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ రాము చూపిస్తున్న అంకితభావం, ఆయన నాయకత్వ పటిమను సిబ్బంది ప్రశంసించారు.ఈ సత్కారం డాక్టర్ రాముతో పాటు, రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ బృందం మొత్తం ఆరోగ్య సంరక్షణ కోసం చేస్తున్న కృషికి గుర్తింపుగా నిలిచింది ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ బి శంకరమ్మ, సి ఓ శ్రీనివాసరావు, ఫార్మసీ ఆఫీసర్ దిలీప్, లాబ టెక్నీషియన్ స్పందన, డిఇఓ స్ఫూర్తి, రాజేశ్వరి నర్సింగ్ ఆఫీసర్ రాజేశ్వరి, మరియు ఏ ఎన్ ఎం లు, సుదర్శనం వాచ్మెన్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సద్దలోని పల్లి గ్రామ పొగాకు రైతులకు న్యాయం చేయండి...

కంపెనీ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్, జోగులాంబ గద్వాల జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ లక్ష్మి నారాయణ కి వినతి పత్రం, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 1 (ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామ పొగాకు రైతులకు శ్రీ పొగాకు కంపెనీ ఎంప్లాయిస్ వారు నవంబర్ నెల 2024లో చివరలో ముకేనా భారత్ సురేందర్ వీరు మా గ్రామానికి వచ్చి మేము పెద్ద పొగాకు బాగా దిగుబడి వస్తుందని అని చెప్పి ప్రతి పొగాకు బెలూన్లను చేస్తాం అలాగే నలుక పొగాకు కూడా కొంటాం అని చెప్పడం జరిగింది. ఈ పొగాకు మన ఏరియాలో లేదు అని రైతులు అడగగా మేము తిరుపతి నుంచి తెస్తాము అని చెప్పి ఒక ఎకరానికి ఒక మూట లేదా రెండు మూటలు 7000 రూపాయలు వసూలు చేయడం జరిగింది. మరియు ఒక పొగాకు బెలూన్లను, 18000 మరియు 19000 రేటు కొనుగోలు చేస్తాం ఇంకా కూడా ధర పెరుగుతుంది అని చెప్పడం జరిగింది. మా గ్రామంలో కొన్ని పొగాకు బెలూన్లను, అవి గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనుక్కోవడం లేదు రైతులు ఆందోళన చెందుతున్నారు. మరియు ఒక పొగాకు 30 రూపాయల నుండి 40 రూపాయల వరకు కూలీలు పెట్టుకొని కూటియ్యడం జరిగింది. ఒకొక్క కూలి మనిషికి 30 నుండి 50 రూపాయల వరకు పొగాకు తోరణాలు కూలీలు పుడతారు మరియు ఒక ఎకరానికి ?4,0000 నుంచి 50 వేల రూపాయల వరకు ఖర్చు అవింది రైతులకు, వారి యొక్క వైట్ వర్గం ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించి 5,320 రూపాయలు పట్టుకొని, మిగిలిన బ్యాలెన్స్ రైతు అకౌంట్ కు వేస్తున్నారు. కంపెనీ యజమాని సునీల్ గారితో చరవాణి ద్వారా మాట్లాడి వ్యాపారులు దళారులు అంత కలిసి రైతులనునిండా ముంచేస్తున్నారు. వారం రోజులు పొగాకు బెలూన్లను కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున, కంపెనీ ముందర నిరాశన చేస్తాము అని హెచ్చరించారు. పొగాకు బెంగుళూరులను వెంటనే కొనుగోలు చేయాలని కోరడమైనది. నోట్: భారత్ మొబైల్ నెంబర్ : 799 7678 118, నువ్వు కన్నా మొబైల్ నెంబర్: 9676 7462 75, సురేందర్ మొబైల్ నెంబర్: 6281 2094 72, జితేందర్ జిపిఐ 9 6 5 2 5 6 5 7 9, రవి జిపిఎల్ 9866307819. తమ విధేయులు సద్దలోని పల్లి గ్రామ రైతులు పొగాకు కంపల్సరీ కొనుగోలు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు. నేడు జోగులాంబ గద్వాల జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ లక్ష్మీనారాయణకి పొగాకు యజమానులపై అలాగే కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సద్దలోనిపల్లి గ్రామ పొగాకు రైతులు కోరారు.

# చిరందాసుధనుంజయకుఘనసన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రపై డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించి ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ పాల్కే అవార్డును పొందిన పట్టణ కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు మరియు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు అయినటువంటి చిరాందాసు ధనుంజయను పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కాలనీవాసులు, పట్టణ ప్రముఖులు చిరందాసు ధనుంజయ -భ్రమరాంబ దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. మెమొంటోను అందజేశారు. సత్కార పత్రాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర పై 29 నిమిషాల డాక్యుమెంటరీ నిర్మించడం గొప్ప విషయం అన్నారు. తాను నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రానికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 12 అవార్డులతో పాటు ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ పాల్కి అవార్డు సైతం పొందడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తితో చిరందాసు ధనుంజయ అవార్డు-1996 పేరిట చేనేత కళాకారుల జీవనశైలి పై మరో చిత్రాన్ని రూపొందిస్తుండడం అభినందనీయమని కొనియాడారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో ఉన్న ప్రధాన సమస్యలు, ఈ ప్రాంతంలోని వృత్తిదారులు, ప్రజల జీవనశైలి పై కూడా చిత్రాల నిర్మించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంత రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మండల సుభాష్ చంద్ర చారి, మాజీ అధ్యక్షులు ఢిల్లీ శంకర్ రెడ్డి, అయ్యాడపు ప్రతాపరెడ్డి, మాజీ కౌన్సిలర్లు తాడూరి శిరీష పరమేష్, పోలోజు శ్రీధర్ బాబు, కాలనీ కోశాధికారి వనం రాజు, ప్రతినిధులు ముటుకుల్లోజు ప్రభాకర్ చారి, ముత్యాల సత్తిరెడ్డి అందోజు నాగభూషణం చారి, దాడి సురేందర్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దాసోజు సంపూర్ణ చారి, గోశిక స్వామి, సుంచు రాజు, గుర్రం నరసింహ, పోలోజు శ్రీనివాస చారి, కాట్రగడ్డ శ్రీనివాస్, చిలకల శ్రీనివాస్ యాదవ్, వర్గాల బాలసుబ్రమణ్యం, జల్ల రమేష్, దోర్నాల పాండు, చెరుకు మల్లేష్, మద్దూరి మురళీధర్ రావు, గుంటోజు జంగయ్య చారి, ఉయ్యాల జంగయ్య, జిల్లా బిక్షం, జిల్లా చంద్రం, బాలగోని లక్ష్మణ్, అయ్యాడపు అజిత, మండరోజు అమృత, ముటుకుల్లోజు నీరజ, వనం మమత, బైరు మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తెలంగాణ రాష్ట్ర రామచందర్ రావు నీ సన్మానించిన శ్రీరాముల యాదవ్

బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ని.. ఘనంగా సత్కరించిన శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)




తెలంగాణ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణం 2025లో భాగంగా రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లోని వేదా కన్వెన్షన్ హాల్లో తెలంగాణ బిజెపి నూతన అధ్యక్షుడి ప్రకటన మహోత్సవంలో కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రివర్యులు, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల పరిశీలకురాలు శోభా కరంద్లాజే, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , బండి సంజయ్, జాతీయ ఓబీసీ మోర్చా నాయకులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ , డీకే అరుణమ్మ , తెలంగాణ సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి, తెలంగాణ బిజెపి ఇన్చార్జి అభయ్ పటేల్ జి, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మరియు రాష్ట్ర నాయకులు కార్యకర్తలు అభిమానుల అభిమానులు అందరి సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావుని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నూతన అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుని ఘనంగా సత్కరించారు.

# టూ టౌన్‌సీఐప్రతాప్‌కుఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ జులై 1 / భద్రాద్రి కొత్తగూడెం




జిల్లాలోని చుంచుపల్లి మండలం పరిధిలో ఉన్న టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా ప్రతాప్ మట్వాడ బాధ్యతలు స్వీకరించారు. గతంలో వరంగల్‌లో సీఐగా సేవలందించిన ప్రతాప్, ఐజీ కార్యాలయం నుండి నేరుగా టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, నవభూమి ప్రతినిధి భూక్య ప్రేమ్ కుమార్ నాయక్ మరియు ఐబీన్ ఛానెల్ సీఈఓ ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.సీఐ ప్రతాప్ చార్జ్ తీసుకున్న క్షణం నుంచే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ తమ సేవలను అందిస్తున్నారు. టూ టౌన్ పరిధిలోని రౌడీషీటర్లు, దొంగలు, మరియు ప్రజల శాంతికి భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. కొట్లాటలు, భూతగాదాలలో అనవసర జోక్యం చేసుకోకూడదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచారు.రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే పటిష్టమైన భద్రతా చర్యలను ప్రారంభించారు. సీఐ ప్రతాప్ కఠిన వైఖరితో దొంగలు, రౌడీషీటర్లు, కొట్లాటలకు పాల్పడేవారు, భూ కబ్జాదారులు, పేకాట రాయుళ్లు, మరియు కొందరు రాజకీయ నాయకుల్లో వణుకు పుడుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సీఐ ప్రతాప్ రాకతో టూ టౌన్ పరిధిలో నేరాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# వలిగొండ మండల ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

వలిగొండ ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించాలి
వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వలిగొండ జులై 1 ప్రజా గొంతుక ప్రతినిధి



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ దశరథ.కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బాలికల వసతి గృహంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు పాఠశాల ప్రారంభమై నెల రోజులు గడుస్తా ఉన్న ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా పాఠశాల హాస్టల్ ప్రారంభించారన్నారు ప్రభుత్వం ఒకవైపు ఆర్భాటంగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేస్తామని చెప్పుతూ మరో ఒకవైపు హాస్టల్కు రావాలంటే భయపడే విధంగా తయారు చేస్తున్నారన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ వలిగొండ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని సందర్శించి ఇక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు హాస్టల్లో గ్లిజరిన్ పనిచేయక చలి వాటర్ లో స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉన్నది మరియు మిక్సీ గ్రైండర్ పనిచేయక టిఫిన్లు చేయడం లేదన్నారు చేయడం మరియు డంపింగ్ యార్డ్ ద్వారా దోమలు వస్తున్న పరిస్థితి ఉన్నది హాస్టల్ వీధిలైట్లు పనిచేయడం లేవు హాస్టల్లో రూమ్లకు డోర్లు విరిగిపోవడం జరిగినది ఇవన్నీ సమస్యలు కండ్లకు కనిపిస్తా ఉన్న ప్రభుత్వం ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా కాలం ఎలా చేస్తున్న పరిస్థితి ఉంది వెంటనే అధికారులు ఈ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయకపోతే హాస్టల్లో ఉన్న విద్యార్థులు అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ గా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# వంగవీడు గ్రామంలోసభాసలిని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు









మధిర ఎర్రుపాలెం మండలాల అన్నదాతల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఆనాడు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ వ్యవసాయ రంగ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఉద్దేశం అని నిరూపిస్తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గౌరవ మల్లు భట్టివిక్రమార్క కృషితో వంగవీడు గ్రామంలో వైరా నదిపై జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం కొరకు 600 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి ది 03 .07 2025 తేదీన శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా శిలాఫలక నిర్మాణ మరియు సభా వేదిక స్థలాలను సంబంధిత అధికారులతో కలసి పరిశీలించిన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య వంగవీటి గ్రామ మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచి పులిబండ్ల చిట్టిబాబు నెల్లూరు కమలాకర్ రాము తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 02 జులై 2025

# ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం

ప్రజా గొంతు న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులతో కలిసి చౌటుప్పల పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున ప్రపంచ వైద్యుల దినోత్సవ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ పాండురంగం,డాక్టర్ అలివేలు విజయకుమార్, డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ రాజుచారి లను ఘనంగా శాలువాలతో సన్మానించి ప్రపంచ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య జోనల్ అధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి గౌరవాధ్యక్షులు గంగాపురం సత్యనారాయణ నిమ్మల యాదగిరి పసుల యాదయ్య ఉపాధ్యక్షులు మైలారం రాజు,ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్, కోరే ప్రకాష్,గట్టు మల్లేష్ మండే మల్లేష్ లింగాల వెంకటేష్,పరమేష్ మైలారం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రాంచందర్ రావు ఆకుల శ్రీ వాణి నుండి అభినందనలు.

ప్రజాగొంతుక ప్రతినిది,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన న్యాయవాది ఎన్.రాంచందర్ రావుకి హృదయపూర్వక అభినందనలు!భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అంకితమై, నిస్వార్థంగా, అవిశ్రాంతంగా పనిచేస్తూ ప్రజల మద్దతు సాధించిన ఎన్.రాంచందర్ రావుకి ఈ పదవి దక్కడం అత్యంత గర్వకారణం.ఈ సందర్భంగా పార్టీ కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న సరూర్నగర్ కార్పొరేటర్ శ్రీమతి ఆకుల వాణి ని ప్రత్యేకంగా అభినందించాలి.ఆమె కృషి, క్రమశిక్షణ, ప్రజలతో నిత్యం ఉండి సమస్యల పరిష్కారానికి అంకితమైన విధానం %-% బీజేపీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.ఈ నాయకత్వంలో రాబోయే 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని మా విశ్వాసం.శుభాకాంక్షలతో ఆకుల శ్రీ వాణి కార్పొరేటర్ %-% సరూర్నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ.






# ఆశా వర్కర్ల సమ్మె నోటీసులు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు. ఏ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 1:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ఆశా వర్కర్లు జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనందుకు సమ్మె నోటీసులు అందజేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి సాయి సౌమ్య కు సమ్మె నోటీసులు అందజేశారు. నాలుగు లేబర్ కోర్స్ వెంటనే రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధించాలని, ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని, నెలసరి వేతనం 26,000 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల ఆశ వర్కర్ల పాల్గొన్నారు.

# ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా త్రినిటీ విద్యాసంస్థలలో ఒకటవ తరగతి చదువుతున్న 200 మందివిద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో వైద్య వృత్తి యొక్క విశిష్టతను ,అవసరాన్ని కళ్ళకు కట్టినట్లు రాత్రనకా పగలనకా రోగుల క్షేమాన్ని కోరుకుంటూ ,అమ్మ జన్మనిస్తే వైద్య దేవుడు ప్రాణాలను నిలబెడుతున్నారని సిపిఆర్ ,ప్రథమ చికిత్స ,ఆపరేషన్ ,గాయాలకు కట్టుకట్టడం ,స్ట్రెక్చర్ పై తీసుకెళ్లడం ,వీల్ చైర్ నడపడం లాంటివన్నీ ప్రదర్శించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు డెంటిస్ట్ పాల్గొని ఈ కార్యక్రమము 20 సంవత్సరముల క్రిందటి నా విద్యార్థి దశను గుర్తుతెచ్చిందని ఆ రోజులను వివరించారు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ విశిష్ట మైన ఏ రోజున వదిలిపెట్టక విద్యార్థినీ విద్యార్థులలో వివిధ వృత్తుల యొక్క విశిష్టతలను తెలుపుతూ విద్యార్థి నీ విద్యార్థులకు నూతన విద్యా విధానాలను ఈ విద్యార్థులు వారి భవిష్యత్తును పెంచుకునే విధంగా కార్యక్రమాలు నిర్వర్తించి విద్యార్థినీ విద్యార్థు లను ఉత్తేజపరచడం విద్యాసంస్థలకు సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా త్రినిటీ పాఠశాల యందు చదివి ప్రస్తుతం అపోలో మెడికల్ కాలేజ్ నందు వైద్య విద్యార్థినిగా చదువుతున్న ముత్తిరెడ్డి హరిని రావడం విద్యా సంస్థకు గర్వకారణమని తెలిపారు .ముత్తిరెడ్డి హరిణి మాట్లాడుతూ నాలాగా త్రినిటీ విద్యార్థులందరూ ఏదో ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని కోరుకుంటున్నాను అని ,మనసుపెట్టి చదివితే ఏది అసాధ్యం కాదని విద్యాసంస్థ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల మార్గదర్శకంలో మనమందరం ఉండడం అదృష్టమని అన్నారు ఈ కార్యక్రమాన్ని త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు






# డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మైలవరం పట్టణంలో ప్రముఖ ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ రామబ్రహ్మం కిడాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామీణ వైద్యులు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రమేష్ ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాకు వైద్యం నేర్పిన మా గురు సమానులు డాక్టర్ రామబ్రహ్మం ని డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువుతో సత్కరించటం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మలాది ప్రమీల రమేష్, కార్తీక్ సతీష్ హరిపా అరుణ కుమారు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక: (నర్సాపూర్) కౌడిపల్లి:



గ్రామాలలో చెత్త చెదారం నిండిపోయి గ్రామాలన్నీ మురికి కూపం లా మారినా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట బి ఆర్ ఎస్ నాయకుల తో కలిసి ధర్నా చేపట్టారు గ్రామాలలో చెత్త ట్రాక్టర్లను నడపక పోవడం, వీ ది దీపాలు పెట్టకుండా పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారడం కాంగ్రెస్ ప్రభుత్వం చేత కాని తానానికి నిదర్శనమన్నారు.కే సి ఆర్ ప్రభుత్వంలో పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెలను,పట్టణ ప్రగతి పేరిట పట్టణాలను అన్నివిధాల అభివృద్ధి చేశారన్నారు.నాడు కే సి ఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పొయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.డీజిల్ పోయాలేక ట్రాక్టర్లు నడపలేమని కార్యదర్శులు చెప్పితే వారికి మెమోలు జారీ చేయడం శోచనీయం అన్నారు.గత ప్రభుత్వంలో చేసిన పనులకు మేమెందుకు బిల్లులు ఇస్తాం అనడం మంత్రి సీతక్క చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ పాలనపై 18 నెలలకే ప్రజలకు విరక్తి వచ్చిందన్నారు.అనంతరం ఎంపీ డి ఓ శ్రీనివాస్,ఎంపీ ఓ క్లిముల్లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామ గౌడ్,మాజీ ఎంపిపి రాజు,ఉపాధ్యక్షుడు నవీన్ గుప్త,మహిపాల్ రెడ్డు,ఏళ్లమయ్య,కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు ప్రాధాన్యత కల్పించాలి.

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు అన్ని పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని మాల మహానాడు మండలాధ్యక్షులు జువ్వి నర్సింహ, ప్రధాన కార్యదర్శి సంగెమ్ నర్సింగరావు లు డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్ మండలం చింతలగూడెం దామెర తంగడపల్లి లో మాల మహానాడు గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేటెడ్ పదవులలో మాలలకు ప్రాధాన్యత కల్పించడం లేదని ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. మాలలు తమ హక్కుల కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. చింతలగూడెం అధ్యక్షుడిగా ఆవుల గణేష్, ఉపాధ్యక్షుడుగా కట్ట రాజు ప్రధాన కార్యదర్శి జువి యాదయ్య, దామెర అధ్యక్షుడిగా సాతిరి భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా సాతిరి సురేష్, తంగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఇటీకకమల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా లక్కు నర్సింహా కమిటీ కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల లింగస్వామి,కట్ట శంకరయ్య,జువ్వి రఘుపతి, దౌడీ యాదగిరి, జువ్వి శివ, గోలి స్వామి, నామ బాలరాజు, సరిపెల్లి యాదయ్య, సాతిరి రమేష్ వల్లబోతు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మంగళవారం రోజున అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ భవన్ నందు డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ లయన్స్ మెంబర్లు డాక్టర్లు డాక్టర్ అవ్వారి శ్రీనివాస్ ప్రసాద్ , డాక్టర్ శ్వేతా ప్రియాంక, డాక్టర్ ఫణిందర్, డాక్టర్ దేప అనిల్ ను లయన్స్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ పోలోజు శ్రీనివాస్ చారి మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి డాక్టర్లు దేవుళ్ళతో సమానమని. డాక్టర్లు కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రజల ప్రాణాల ను కాపాడిన కనిపించే దేవుళ్ళని అన్నారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తీరందాస్ జగన్నాథ్, కార్యదర్శి ఎండి హతహార్ పాషా,కోశాధికారి సిలివేరు మంగయ్య,లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ కుటుంబ సభ్యులు పాల్గొని లయన్స్ డాక్టర్లను ఘనంగా సన్మానించడం జరిగింది.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

మద్యపానం మరియు డ్రగ్స్ కి అలవాటు పడకుండా బాగా చదువుకొని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలి.
కులకచర్ల ఎస్సై.రమేష్ కుమార్. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం మరియు కులకచర్ల పోలీసుల ఆధ్వర్యంలో వివేకానంద పాఠశాల మరియు కళాశాలలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై.రమేష్ కుమార్ మాట్లాడుతూ "జీవితంలో ఉన్నతంగా జీవిస్తూ,మీ కుటుంబానికి అండగా ఉంటూ, సమాజానికి మేలు చేయాలనుకనే మీలాంటి యువతకు,అవరోధంగా లేదా అడ్డుపడే నాలుగు అంశాల గురించి" విద్యార్థి విద్యార్థులకు అవగాహన చేయడం జరిగినదని అన్నారు.అందులో ఒకటి ప్రేమ, రెండు బాల్య వివాహాలు,మూడు పోక్సో కేసులు మరియు నాలుగు మత్తు పదార్థాలకు బానిస కావడం. విద్యార్థినీ విద్యార్థులు ఎవరు కూడా ఈ వయసులో ప్రేమ జోలికి వెళ్లకుండా ఉపాధ్యాయులు చెప్పినా పాఠాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని బుద్ధిగా చదువుకోవాలని సూచించారు.అలాగే ప్రేమ అనే ముసుగులో పడకుండా,యుక్త వయస్సు రాకుండానే వెళ్లిపోయి ఎవరికి తెలియకుండా పెళ్లిళ్లు చేసుకోవడం వలన మీ జీవితాన్ని స్వయంగా మీరే నాశనం చేసుకుంటున్నారని అన్నారు.అలాంటి వారిపై ఫోక్సో కేసులు నమోదు చేసి చట్టపరమైన శిక్షలు వేయిస్తున్నామని హెచ్చరించారు.అలాగే మీకు తెలిసిన వారిలో ఎవరికైనా బాల్య వివాహం చేయదలుస్తుంటే వెంటనే 1098 కి కాల్ చేసి వివరాలు తెలుపవలసిందిగా కోరారు. మద్యపానం మరియు డ్రగ్స్ కి అలవాటు పడకుండా బాగా చదువుకొని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు.సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

## సిగాచి ఘటనను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి,

-సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి సిగాచి పరిశ్రమను పరిశీలించిన పటాన్చెరు ఎమ్మెల్యే జీఎంఆర్,
-భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోండి.-ఇస్నాపూర్లో ప్రభుత్వ ట్రామా కేర్ ఏర్పాటు చేయండి.
-అసంఘటితరంగ కార్మికులకు ప్రమాద బీమా కల్పించండి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జులై 01,





పటాన్చెరు సిగాచి పరిశ్రమ దుర్ఘటనను ఒక గుణపాఠంగా తీసుకుని రాబోయే రోజుల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని. పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటితరంగ కార్మికులకు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం సిగాచి పరిశ్రమను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ, పొంగులేటి సుధాకర్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు లతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ సందర్శించారు. దుర్ఘటన జరిగిన పరిశ్రమలోని వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పాశమైలారంలో వేలాది బల్క్ డ్రగ్స్, ఫార్మా, కెమికల్ పరిశ్రమలు తమ ఉత్పత్తులను కొనసాగిస్తున్నాయని తెలిపారు. ప్రధానంగా పలు పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించకుండా. శిక్షణ లేని దినసరి కార్మికులతో రియాక్టర్లు, బాయిలర్లు నడిపిస్తున్నారని. దీని మూలంగా భారీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. యాజమాన్యాల కక్కుర్తి మూలంగా కార్మికులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పని చేయాల్సిన దారుణ పరిస్థితులు నెలకొంటున్నాయని పేర్కొన్నారు. ఈ అంశంలో ప్రభుత్వం. ప్రత్యేక కమిటీని నియమించి పూర్తిస్థాయిలో తనిఖీలు చేపట్టి. భవిష్యత్తులో ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పటాన్చెరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిద్ధం అవుతున్నప్పటికీని. ఇస్నాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ట్రామా కేర్ ద్వారా ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే సత్వర వైద్యం అందించగలుగుతామని తెలిపారు.అదే విధంగా దేశంలోని వివిధ రాష్ట్రాల కు చెందిన నిరుపేద ప్రజలు పొట్టకూటి కోసం స్థానిక పరిశ్రమలలో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారని.. వారికోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు.. 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందించేలా. యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## భవన నిర్మాణ కార్మికులకు కార్మిక చట్టాలను వర్తింపచేయాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




అసంఘటిత కార్మికులైన భవన నిర్మాణ కార్మికులకు కార్మిక చట్టాలను వర్తింపచేసి వారి పనికి భద్రత కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం హన్మేష్ కోరారు ఈరోజు రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ ఇతర కార్మికుల సంఘం జిల్లా మూడో మహాసభ జిల్లా అధ్యక్షులు పేరబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగింది. దీనిలో ఎం హన్మేష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన కార్మిక హక్కులను కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం తొలగిస్తున్నాదని దీనికి వ్యతిరేకంగా భారతదేశ కార్మిక వర్గం ముఖ్యంగా అసంఘటిత రంగమైన భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులు పోరాడాలని వారి పిలుపునిచ్చారు ఖమ్మం జిల్లాలో ఒక లక్ష యాభై వేల మంది భవన నిర్మాణ కార్మికులు ఉంటే వారికి కనీసం ప్రభుత్వం ప్రకటించిన పథకాలను కానీ అదేవిధంగా ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడి గురవుతున్నారని వారు విమర్శించారు 40 కోట్ల ఎకరాల సాగు భూమి దేశంలో ఉంటే అయినా ప్రభుత్వాలు ప్రజలకు కార్మికులకు పని కల్పించడంలో ఘోరంగా విఫలమైందని వారు ఆరోపించారు ఈ దేశంలో కొంతమంది ధనవంతులు కొంతమంది పేదవారిగా ఎందుకు ఉన్నారని ప్రతి మనిషికి సమానమైన విద్య వైద్య అందించాలని రాజ్యాంగం కల్పించిన నిర్బంధ విద్య వైద్యం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పాలకులు ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం కోసం కుట్రలను తిప్పి కొట్టాలని దీనిని ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని దాని కొరకు కార్మికులు పోరాడాలని వారన్నారు సంపదకు సృష్టికర్తలైన కార్మికులకు సరియైన వేతనాలు ఇవ్వటం లేదని వారన్నారు.టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ప్రధానంగా ఖమ్మం నగరంలో బైపాస్ రోడ్డు జెడ్పీ సెంటర్ గాంధీ చౌక్ ప్రభాస్ టాకీస్ సెంటర్లలో అడ్డాల ప్రాంతాలలో షెడ్లను ఏర్పాటు చేసి కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్లకు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు అందరూ కూడా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా డిప్యూటీ లేబర్ ఆఫీసులలో అప్లై చేసుకున్న సంక్షేమ పథకాల కోసం కార్మికులందరికీ ఎటువంటి షరతులు లేకుండా సంక్షేమ పథకాలను మంజూరు చేయాలని వారి డిమాండ్ చేశారు, ఇంకా ఈ సభలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోస్ పుల్లయ్య జిల్లా నాయకులు శీలం లెనిన్ గొడుగు విజయ్ నరసింహ రావు, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్ సి వై పుల్లయ్య జిల్లా కోశాధికారి ఏ శరత్, జిల్లా నాయకులు కే పుల్లారావు, ఎన్ వెంకట్ నర్సయ్య ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు , దీనికంటే ముందుగా జెండాను జిల్లా అధ్యక్షులు పేరబోయిన వెంకన్న ఎగరవేశారు అమరవీరులను స్మరిస్తూసభ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## 5 న జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల సర్వేలు జయప్రదం చేయండి.

పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి (ప్రజా గొంతుక ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ):




ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని,మందుల కొరత డాక్టర్ల కొరత తీర్చాలని పి హెచ్ సి,స్థాయిలో ఉన్న సమస్యలను వెలికి తీయడానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఒకరోజు సమగ్ర సర్వేలు నిర్వహించనున్నట్లు,ఈ సర్వేలోప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఐద్వా జిల్లా కార్యదర్శి ప్రభావతి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున మర్రిగూడ మండల కేంద్రం రాజుపేట తండాలో ఐద్వా ఆధ్వర్యంలో ఐద్వా సభ్యత్వ నమోదుకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రులలో సరియైన వసతులు కల్పించాలని, ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆమె అన్నారు.డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆమె అన్నారు.. ఇటీవల కాలంలో ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీ అధికమైందని ప్రభుత్వ వైద్య%శీ% నిర్లక్ష్యానికి గురికావడం వలన ప్రజలలో అపనమ్మకం ఏర్పడి ప్రైవేటు వైపు పరుగులు తీస్తున్నారని ఆమె అన్నారు. ఈ అపవాదు తొలగించడానికి ఐద్వా తరపున కృషి చేయనున్నట్లు ఆమె అన్నారు. ప్రజలకు చిత్తశుద్ధితో మెరుగైన వైద్యం అందించినట్లయితే అత్యధికంగా ప్రజలు ఉచిత వైద్యానికే వస్తారని ఆమె అన్నారు.. ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నూతన టెక్నాలజీతో పరికరాలు, ఎక్స్రేలు ల్యాబ్లు,రక్త పరీక్షలు విరివిగా చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర సర్వేలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండలఐద్వా కార్యదర్శి దామెర లక్ష్మీ నాయకురాలు కొడదల కల్పన కేశ బోయిన యాదమ్మ భుజాలు సోనా ,లలిత, వెంకమ్మ ,లక్ష్మీ, మల్లమ్మ ,రాములమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సిగాసి ఫ్యాక్టరీ ప్రమాదంపై సమగ్ర న్యాయవిచరణ జరిపించాలి

గీతరాష్ట్ర సహాయ కార్యదర్శి ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని పాశం మైలారంలోని సిగా చి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో పదుల సంఖ్యలో కార్మికులు మరణించడం అనేకమంది తీవ్ర క్షతగాత్రులైన సంఘటనపై సమగ్ర న్యాయచారణ జరిపించాలని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై గీత డిమాండ్ చేస్తూ. ఈ సంఘటనకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని, ఈ దుర్ఘటనకు ఫ్యాక్టరీలో తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడం, లేబర్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ లేకపోవడం వలన జరిగిందని ఐ ఎఫ్ టి యు అభిప్రాయపడుతుంది. మరణించిన క్షతగాత్రులైన కార్మిక కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని కూడా డిమాండ్ చేస్తుంది. సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తక్షణమే ప్రాసిక్యూట్ చేసి, సెక్షన్ 304 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లిస్తూ కుటుంబానికి ఒక ఉద్యోగాన్ని ఇవ్వాలని, తీవ్రంగా క్షతగాత్రులైన కార్మికులకు ఒకరికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కార్పొరేట్ స్థాయి లో వైద్యాన్ని ప్రభుత్వ పరివేక్షణలో యాజమాన్యం మరియు ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారు( కార్మికులు) సంపూర్ణంగా కోరుకునే వరకు అందించాలని డిమాండ్ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 02 జులై 2025

# చట్టాలపై అవగాహన కార్యక్రమం

కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం మరియు కుల్కచర్ల పోలీసుల ఆధ్వర్యంలో వివేకానంద స్కూల్ అండ్ కాలేజ్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో భాగంగా కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నతంగా జీవిస్తూ, మీ కుటుంబానికి అండగా ఉంటూ, సమాజానికి మేలు చేయాలనుకనే మీలాంటి యువతకు, అవరోధంగా లేదా అడ్డుపడే నాలుగు అంశాల గురించి విద్యార్థి విద్యార్థులకు అవగాహన చేయడం జరిగినది,అందులో ఒకటి ప్రేమ, రెండు బాల్య వివాహాలు, మూడు పోక్సో కేసులు మరియు నాలుగు మత్తుపదార్దాలకు బానిస కావడం. విద్యార్థినీ విద్యార్థులు ఎవరు కూడా ఈ వయసులో ప్రేమ జోలికి వెళ్లకుండా ఉపాధ్యాయులు చెప్పినా పాటలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని బుద్ధిగా చదువుకోవాలని సూచించారు.అలాగే ప్రేమ అనే ముసుగులో పడకుండా, యుక్త వయస్సు రాకుండానే వెళ్లిపోయి ఎవరికి తెలియకుండా పెళ్లిళ్లు చేసుకోవడం వలన మీ జీవితాన్ని స్వయంగా మీరే నాశనం చేసుకుంటున్నారని, అలాంటి వారిపై ఫోక్సో కేసులు నమోదు చేసి చట్టపరమైన శిక్షలు వేయిస్తున్నామని హెచ్చరించారు.అలాగే మీకు తెలిసిన వారిలో ఎవరికైనా బాల్య వివాహం చేయదలుస్తుంటే వెంటనే 1098 కి కాల్ చేసి వివరాలు తెలుపవలసిందిగా కోరారు.అలాగే మద్యపానం మరియు డ్రగ్స్ కి అలవాటు పడకుండా బాగా చదువుకొని, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని, అలాగే సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

# బిఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతాం... తెలంగాణను నిలబెడతాం

కెసిఆర్ ఫ్యామిలీ బిఆర్ఎస్ పార్టీ జోలికొస్తే తరిమికొడతాం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ....మీడియా బ్లేమ్ గేమ్, జర్నలిజం ముసుగులో బ్రోకరిజం తెలంగాణ ఆత్మ గౌరవాన్నే సవాల్ చేసేలా విషపు రాతలు ఆంధ్రా పత్రికలు, టీవీల టార్గెట్ బీఆర్ఎస్ కేసీఆర్ ఫ్యామిలీ ఎల్లో మీడియా గేమ్ షోకు రేవంత్ ,చంద్రబాబులే స్పాన్సర్స్ తెలంగాణ విధ్వంసానిక రేవంత్ రెడ్డి, చంద్రబాబుల జాయింట్ ఆపరేషన్ పచ్చ మీడియా ,బీజేపీలు కూడా తెలంగాణ వ్యతిరేక కుట్రలో భాగస్వాములే రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే కేటీఆర్ పై దుష్ప్రచారం కేటీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసేలా ఆంధ్రోళ్ల పేపర్లు, టీవీల్లో పచ్చి అబద్ధాలు అన్నం పెడుతున్న పురిటి గడ్డకే సున్నం పెడుతున్న కాంగ్రెస్ రాక్షస సంతతి తెలంగాణకు భస్మాసుర హస్తం, ఆంధ్రాకు అభయ హస్తం బీఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతాం, తెలంగాణను నిలబెడతాం కెసిఆర్ ఫ్యామిలీ, బీఆర్ఎస్ పార్టీ జోలికొస్తే తరిమికొడతం అన్నారు

# వైద్యులారా వందనం...త్రివేణి పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం




ఈరోజు నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. బిదన్ చంద్ర రాయ్‌చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాబిశెట్టి హాస్పిటల్ కి చెందిన డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, ఆర్తో స్పెషలిస్ట్ గారిని మరియు సాయిరాం హాస్పిటల్ డాక్టర్ సునీల్ కుమార్ జంగాల, గ్యాస్ట్రో ఎంట్రోలాజిస్ట్ గారిని త్రివేణి యాజమాన్యం మరియు విద్యార్థులు కలసి స్వీట్స్ ఇచ్చి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియచేసారు. గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ మనకి ఏదైనా సమస్య వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్తాం.. ప్రతి ప్రొఫెషన్‌కి ఓ టైమ్ అంటూ ఉంటుంది. కానీ, కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. మనకి ఆరోగ్య సమస్యలు ఎప్పుడు ఎదురైతే అప్పుడు వెళ్తాం. అలాంటప్పుడు డాక్టర్స్ ప్రాణాలు కాపాడతారు. నిజానికి అంత కంటే ఎక్కువే చేస్తారు. వాళ్ళు పేషెంట్ మానసికస్థితిని బట్టి వ్యవహరిస్తారు. పేషెంట్ కి బాధ కలుగకుండా చేసే చికిత్సపై దృష్టి పెడతారు. రోగి త్వరగా కోలుకునేలా చేస్తారు. ఒకవేళ ఒకరికి నయం చేయలేని వ్యాధి వస్తే వారు తమ మిగిలిన జీవితాన్ని హాయిగా గడిపేందుకు కృషి చేస్తారు. అలాంటి డాక్టర్స్ కి డాక్టర్స్ డే రోజున మన కృతజ్ఞతలు తెలుపుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మానవ జీవితం అనేకమైన అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకుని సతమతమవుతున్నప్పుడు ఆ శారీరక రుగ్మతలను తగ్గించి మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులకు మనమందరం ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని, మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులే మన పాలిటి దైవాలుగా వారిని గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ డాక్టర్ల వేషధారణ లో రకరకాల వైద్య పరికరాలను పదర్శిస్తూ వాటి ఆవశ్యకతను తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలి

దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీని ముట్టడిస్తాము
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ,పుట్టపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని లేని మేడల దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు, పరిగి నియోజకవర్గ పాల సీతాలికరణ కేంద్రంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రంపల్లి శ్రీనివాస్ లంబడి అక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్ జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్ దళిత సంఘాల నాయకులు కుల్కచర్ల వెంకటేష్ మాట్లాడుతూ, గత పది రోజుల క్రితం కుల్కచర్ల మండలం పుట్టపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసిన ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆరోజు ప్రజాసంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాష్ట్ర రోకలు నిర్వహించి వికారాబాద్ జిల్లా కలెక్టర్కి ఎస్పీకీ లేక వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగింది. అయినా కూడా ఇప్పటివరకు ఆ దుండగులను గుర్తించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ఒకటే హెచ్చరిస్తున్నాం రెండు మూడు రోజులలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేసి రిమైండర్ తరలించాలి లేని మెడల దళిత సంఘాల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

డాక్టర్ నరేష్ మామిడి వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
ప్రజా గొంతుక న్యూస్,జులై1) సూర్యాపేట:





రక్తదానం ప్రాణదానంతో సమానమని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ చాతీ వ్యాధి నిపుణులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు.మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు. అనేక మంది రోగులు అత్యవసర సమయాల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రక్తదానంపై అపోహలను వీడి ముందుకు వచ్చి రక్తదానం చేయడం వల్ల పలువురి ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. రక్తదానాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు, డెలివరీ కేసులు, కీమోథెరపీ, తలసేమియా బాధితులు, సర్జరీలు,అత్యవసర కేసుల్లో రక్తదానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. కోట్లమంది జనాభా ఉన్న మనదేశంలో వేల సంఖ్యలో బ్లడ్ బ్యాంకులు ఉన్నాయన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చే దాతలకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, దీని వల్ల వారి ఆరోగ్య పరిస్థితిని కూడా తెలుసుకొని జాగ్రత్త పడవచ్చని అన్నారు.మానవ మనగడలో వైద్యుల పాత్ర మరువలేనిదని, వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ఆస్పత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ, బయ్య దయాకర్,డాక్టర్ నజీర్, ఆస్పత్రి సిబ్బంది నవిలే నాగరాజు, పేరెల్లి రియాజ్, సోమగాని సందీప్, మద్దెల రమ్య, రావుల మాధురి, నకరికంటి సాయి, ఇంకొల్లు శ్రీకాంత్, షేక్ నజీర్ బాబు, ఉప్పల చైతన్య, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# జులై 14 నుంచి చేపట్టే విద్యుత్ ఆర్టిజన్ ల సమ్మె సైరన్ ను విజయవంతం చేయండి

టీవీ ఏసి జేఏసీ చైర్మన్ మేడె మారయ్య ప్రజా గొంతుక న్యూస్, (జులై01) సూర్యాపేట:



విద్యుత్ ఆర్టిజన్ ల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జులై 14 నుంచి చేపట్టే విద్యుత్ ఆర్టిజన్ ల సమ్మె సైరన్ ను విజయవంతం చేయాలని టీవీ ఏసి జేఏసీ చైర్మన్ మేడె మారయ్య పిలుపునిచ్చారు. ఆర్టిజన్ విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మెకు సంబంధించించి సూర్యాపేట జిల్లా ఆర్టిజన్ కార్మికులు మంగళవారం టీజీఎస్పీడీసీఎల్ సూర్యాపేట సర్కిల్ ఆఫీస్ నందు సర్వసభ సమావేశం నిర్వహించి మాట్లాడారు. యూనియన్ల కు సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికుడు యూనియన్లకు అతీతంగా జులై 14 వ తేదీ నుండి సమ్మెలో పాల్గొనాలని కోరారు. అలాగే ఒకే సంస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని విమర్శించారు. స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీ ఎస్ ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మగౌరవనికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని పేర్కొంటూ జులై14 తేదీ నుండి విధులను బహిష్కరించి ముక్తకంఠంతో సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టిజన్ అనే ఒక ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచారని వాపోయారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తానని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారని ఇంతవరకు అతిగతి లేదని ఆక్షేపించారు. ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేసి మా ఇంటిలో ద్వీపం వెలిగిస్తారని లేనిపక్షంలో నిరవధిక సమ్మె ఎంత వరకైనా సిద్ధమే అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ యూనియన్ నాయకులు రెహమాన్, దయాకర్ రెడ్డి, మురహరి, రామస్వామి, రాఘవ గోపికృష్ణ, నాగయ్య, యాకయ్య, రమేషు, చారి, రవీంద్ర చారి, పరమేశు, సైదులు, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## టింగిరికారి ఇబ్రహీం మరణం

## పార్టీకి తీరని లోటు మాజీ మంత్రి

ఇబ్రహీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్ర బీఆర్ఎస్ పార్టీ నాయకుడు టీంగిరికారి.నరేందర్ తండ్రి టీంగిరికారి ఇబ్రహీం మరణ వార్త స్థానిక నాయకులతో తెలుసుకున్న సబితమ్మ మహేశ్వరం గ్రామం చేరుకుని ఇబ్రహీం చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య ముదిరాజ్, స్వర్ణగంటి ఆనందం, మునగపాటి నవీన్, కర్నాటి మనోహర్, నిమ్మగూడెం సుధీర్, కాడమోని ప్రభాకర్, బాలయ్య,మిద్దింటి యాదగిరి, ఆకుల వీరిబాబు, సున్నం కృష్ణ, మహేష్ తదితరులు ఉన్నారు..

## బాల విహార్ పార్క్ ను సందర్శించిన కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జులై 01,





రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బలవిహార్ పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా ఈరోజు సుమారు 25.00 లక్షలతో డెకరేటింగ్ లైట్స్ కొరకు స్థానిక గ్రామ పెద్దలతో కలిసి శంకుస్థాపన చేసిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే వేసిన వాకింగ్ ట్రాక్ లలో నీరు నిలిచి ఉంది అని పర్యటనలో చూసిన వెంటనే సంబంధిత వర్క్ ఇన్స్పెక్టర్ కి నీరు వెళ్లేవిధంగా చూడాలి అని కార్పొరేటర్ తెలిపారు.వారితో మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఏలేష్,ఎల్వర్తి మల్లేష్,సిఎం మల్లేష్,బైకన్ నవీన్ యాదవ్,రవి,హన్మంతు,రమేష్,మల్లేష్,మల్లికార్జున్,సత్యం,ఖాజా,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించినజస్టిస్షమీమ్ అక్తర్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని హెల్త్ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ సందర్శించారు.వివిధ రోగాలతో హాస్పిటల్ కు వచ్చే పేషంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్ సూచించారు. మంగళవారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను వారు సందర్శించారు. హాస్పిటల్ లోని మెడికల్ క్యాజువాలిటీ, ఐసియు,మెడికల్ కేర్,జనరల్ సర్జికల్ వార్డ్,మెడికల్ వార్డు, డయాలసిస్ ,ఎక్స్ రే తదితర వార్డులను పరిశీలించారు.డాక్టర్ అలివేలు,డాక్టర్ కాటంరాజు ను హాస్పిటల్ యొక్క పరిస్థితులను, రోగుల పట్ల వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్చకుల సమస్యల పరిష్కారం కోసం అర్చక ఉద్యోగ జె ఎసి పనిచేస్తుంది

### అర్చక ఉద్యోగుల జె ఎసి చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఘనంగా వలివేటి వీరభద్ర శర్మ పదవీ విరమణ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్,(జులై01) సూర్యాపేట:





ప్రభుత్వాలు ఏదైనా అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ముందుకు సాగుతామని తెలంగాణ రాష్ట్రంలో 13000 అర్చకులు ఉద్యోగులు దుప దీప నైవేద్య అర్చకులు సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చిస్తామని తెలంగాణ అర్చక ఉద్యోగ జె ఎ సి చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ అన్నారు. మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా పట్టణ కేంద్రంలో గల అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ పదవి విరమణ సందర్భంగా 300 మంది పాల్గొని ఆత్మీయ సత్కారం నిర్వర్తించి వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గంగ ఉపేందర్ శర్మ మాట్లాడుతూ . వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ధూప దీప నైవేద్య పథకానికి గతంలో 2500 ఇస్తే తెలంగాణ అర్చక సమాఖ్య పక్షాన 6000 రూపాయలు అదేవిధంగా పదివేల రూపాయల వరకు పెంపొందించుకొని గ్రామీణ ప్రాంతాల్లో అర్చకులకు న్యాయం చేయడం జరిగిందని అదేవిధంగా ధూప దీప నైవేద్య అర్చకులకు స్కీం అనే పదాన్ని తొలగించి ఒక పేస్కేల్ ఏర్పాటు చేసి దేవాదాయ శాఖలో పూర్తిగా విలీనం చేయించి ఉద్యోగ భద్రత కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఎన్ని సంఘాలు ఉన్నా సమస్య ఒకటే కాబట్టి సమన్వయంతో సంఘీభావంతో అర్చకులు అందరూ ఏకతాటిపై రావడం వలన ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలు పరిష్కారమైతాయని, 3000దేవాలయాల్లో అర్చకులకు కానీ (జీఐఏ) ద్వారా వేతనాలు రావడానికి ప్రభుత్వ ఖజానా నుండి వేదనాలు పొందడానికి కారకులు కేవలం గంగు ఉపేందర్ శర్మ కీర్తిశేషులు.గంగుబానుమూర్తులు మాత్రమే అని విధితమే అని పేర్కొన్నారు. అర్చక వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు కాండూరి కృష్ణమాచారి మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ కమిషనర్ వెంకట్రావు ప్రత్యేక చొరవ చూపి అర్చక వెల్ఫేర్ బోర్డు నుండి తీర్మానాలు ప్రవేశపెట్టగా పది తీర్మానాల్లో 8 తీర్మానాలు ఆమోదం పొందాయని ముఖ్యంగా రిటైర్మెంట్ అవుతున్న అర్చకులకు 6 ఎబిసి లో పనిచేస్తున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ అయితే 8 లక్షల రూపాయలు గ్రాట్యుటీ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి అర్చక ఉద్యోగులకు ఐదు లక్షల రూపాయల వరకు హెల్త్ కార్డు అందించడం జరుగుతుందని తెలిపారు... గృహ నిర్మాణాలకు అర్చకుల పిల్లల వివాహాలకు ఉపనయనాలకు కర్మకాండలకు నిధులు వచ్చే విధంగా తీర్మానించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జక్కాపురం నారాయణస్వామి మాట్లాడుతూ అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 6400 మంది ధూపదీప నైవేద్య అర్చకులకు సువర్ణ శకమని పేర్కొంటూ ధూపదీప నైవేద్యాల అర్చకురకు ఐదు లక్షల రూపాయల వరకు హెల్త్ కార్డు అందించడం జరుగుతుందని తీర్మానాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని అని పేర్కొన్నారు. జిల్లా సహాయ కమిషనర్ భాస్కర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో అర్చక ఉద్యోగులకు ధూపదీప నైవేద్య అర్చకులకు సమస్య ఏదైనా పరిష్కరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అదేవిధంగా ఉద్యోగ విరమణ చేసిన వలివేటి వీరభద్ర శర్మ తన వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న అర్చక జేఏసీ నాయకులకు ధూపదీప నైవేద్య అర్చకులకు భక్తులకు దేవాదాయ శాఖ అధికారులకు కృతజ్ఞత తెలియజేస్తూ సంఘానికి సమాజానికి దేవాలయానికి నేను చేసిన సేవలను కొనియాడుతూ మాట్లాడడం నాకు దక్కిన గౌరవముగా భావిస్తున్నానని గత 35 సంవత్సరాలుగా ఎవరి నొప్పించకుండా ఆ విశ్వనాధునికి సేవలు చేస్తూ అంచలు అంచలుగా ఎదిగి దేవాలయ ప్రధాన అర్చకుడిగా అర్చక జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా ధూపదీప నైవేద్య అర్చక సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా సేవలు చేశానని భవిష్యత్తులో ఇంకా చేస్తానని అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనగుల రత్నాకర్, అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పరాశరం రవీంద్ర చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్రం చంద్రశేఖర్ శర్మ, రాష్ట్ర దేవాలయాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాండూరి కృష్ణమాచారి, అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణస్వామి, ఆలయ కార్య నిర్వహణ అధికారి లక్ష్మణరావు, సూర్యాపేట బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శంకరమూర్తి ధూప దీప నైవేద్యం రాష్ట్ర అధ్యక్షులు బీసీ నాయకులు పి. శ్రీకాంత్ స్వామి, డి డి ఎం ఎస్ రాష్ట్ర నాయకులు వాసుదేవ శర్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డీడీఎస్ పెన్నా మోహన్ శర్మ, మతైక సంఘం రాష్ట్ర నాయకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, జిల్లా నాయకులు అర్చకులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ రంగారావు ,వెంకట్ నారాయణ, పాల్గొన్నారు.

### రాసాల లింగస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం

## చేసిన మాచర్ల సంతోష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాసాల లింగస్వామి అకాల మరణం చెందారు. వారి కుటుంబ సభ్యులకు కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం దేవాలయం అధ్యక్షులు కొలను మధుసూదన్ ఎర్రగుంట నరసింహ ఏల మురళి గుర్రం సత్తి రెడ్డి పొట్ట బత్తిని పురుషోత్తం ఎర్రగుంట సర్వయ్య రాసాల నరసింహ కుంట్ల దయాకర్ పాల్గొన్నారు.

## సుమన్ టీవీ అవార్డు అందుకున్న డాక్టర్ సుదీర్ కుమార్ ను

సన్మానించిన పెతిక సంఘం నాయకులు ప్రజా గొంతుక న్యూస్, (జులై01)సూర్యాపేట:



అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని మనుషులను బతికించే మహా శక్తివంతులు వైద్యులని అలాంటి వైద్య వృత్తిని చేపట్టి సమాజంలో రాణిస్తున్న డాక్టర్ మిన్న రామక్రిష్ణ, డాక్టర్ సుధీర్ కుమార్ అబినందనీయులని పలువురు పెతిక సంఘం నాయకులు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా సూర్యాపేట ఐఎంఏ ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ప్రముఖ వైద్యులు డాక్టర్ మిన్న శివరామక్రిష్ణ, సుమన్ టివి అవార్డు అందుకున్న ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ సుదీర్ బాబులను సూర్యాపేట పట్టణ పెరిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించి మాట్లాడారు.వైద్య వృత్తిలో పలువురి మన్ననలు పొందుతూ జిల్లాకే తలమానికంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ మిన్న శివరామక్రిష్ణ, డాక్టర్ సుధీర్ బాబులు మన సంఘానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మిన్న శివరామక్రిష్ణ మాట్లాడుతూ వైద్యాన్ని వృత్తిగా కాకుండా మనుషులను బతికించే గొప్ప పనిగా తాము చేస్తున్నాం కాబట్టే ప్రజల మన్ననలు పొందగలుగుతున్నామన్నారు.ఐఎంఏ ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తాను ట్రస్టు అబివృద్ధికి శాయ శక్తులా కుషి చేస్తానన్నారు. అనంతరం సూర్యాపేట పట్టణ పెరిక సంఘం నాయకులు పూలమాలలు శాలువాలతో ఇరువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ పేతిక సంఘం నాయకులు బొలిశెట్టి మధు, బంధు శ్రీదర్ బాబు, బంధు వీరయ్య, తొగరు మల్లికార్జున్, సముద్రాల రాంబాబు, సుంకరి లింగమూర్తి, అంకతి వెంకన్న, సంద్యాల వినోద్, పత్తిపాక వేణుధర్, పోతరాజు నర్సయ్య, పత్తిపాక వెంకటేశ్వర్లు, సంధ్యాల వెంకటనారాయణ, ఎర్రంశెట్టి ఉపేందర్, పిన్నని మల్లికార్జున్, బచ్చు వేణు, పత్తిపాక శ్రీనివాస్, ఎర్రంశెట్టి లింగయ్య, నెమ్మని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 02 జులై 2025

# జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై క్రూర దౌర్జన్యాలు, దాడులు పెరిగిపోతున్నాయని ఈ అమానవీయ సంఘటనలతో దేశం సిగ్గుతో తలదించుకుంటుందని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్ లో జరిగిన కెవిపిఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాలో ఇద్దరు దళిత యువకులు ఆవు దూడలను తీసుకెళ్తుండగా గోరక్షక దళాల ముసుగులో ఆర్ఎస్ఎస్ మతోన్మాద గో గుండాలు అమానవీయ చర్యలకు ఒడిగట్టారని అన్నారు. అరగుండు కొట్టించి బలవంతంగా మురుగునీటిలో ముంచి మోకాళ్లపై ఊరిలో నడిపించడం గడ్డి తినిపించడం వంటి చిత్రహింసల పాలు చేశారని చెప్పారు. గోరక్షక దళాలు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నాయని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నాయని,గోరక్షక దళాలను తక్షణమే నిషేధించాలన్నారు ఆ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోరక్షక దళాలు ఆర్ఎస్ఎస్ ప్రోత్బలంతోనే ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని అన్నారు. 78 ఏళ్ల స్వాతంత్రం తర్వాత మధ్యయుగాల కాలంనాటి శిక్షలను ఇంకా ఈ దేశం భరించాలా? అని ప్రశ్నించారు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న ఈ అమానవీయ సంఘటనలను అందరూ ఐక్యంగా ఖండించాలన్నారు. కార్మికుల కర్షకుల హక్కులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్ నందిగామ సైదులు జిల్లా నాయకులు తక్కెళ్ళపల్లి శ్యామ్ సురేష్ శారద శ్రీకాంత్ వెంకన్న మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు పలు సూచనలు అందించిన డిఎంహెచ్వో

డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్న వైద్య అధికారులకు సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం ను మంగళవారం నిర్వహించడం జరిగింది అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి అన్నారు.అన్ని ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య కార్య కర్త వద్ద, ఆశ వద్ద, అంగన్వాడీ కేంద్రాల వద్ద, గ్రామ పంచాయితీలలో, ఇతర కార్యాలయాలలో ఓ ఆర్ ఎస్ డిపోలను పెట్టాలి అని అన్నారు. ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్, జింక్ కార్నర్స్ ను ఏర్పాటు చేయాలి అని అన్నారు. పాఠశాలల యందు ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారు చేసే విధానం నేర్పించాలి అని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు మిల్డ్, మోడరేట్, సేవియర్ డీహైడ్రేషన్ ( నిర్జలీకరణ) గుర్తించుట నేర్పించాలి అని అన్నారు. 6 నెలల లోపు పిల్లలు అయినచో 6 సార్ల కంటే 2ఎక్కువ, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు 3 సార్ల కంటే ఎక్కువ నీళ్ల విరేచనాలు అయినచో డయేరియా అని అంగన్వాడీ టీచర్ లకు అవగాహన కల్పించాలని అన్నారు. అసాధారణ వ్యాధి లక్షణాలు ఉన్న కేసులు నమోదు అయినచో లేదా అసాధారణ సంఖ్యలో కేసులు నమోదు అయినచో జిల్లా కార్యాలయంకు తెలియ జేయాలి అని వైద్యాధికారులను ఆదేశించారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వారు నీరు, ద్రావణాలు ఎక్కువ తీసుకోవాలి అని అన్నారు. పప్పాయ పండు ద్రావణం తీసుకోవాలి అని, మెత్తటి ఆహారం తీసుకోవాలి అని, ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలి అని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యాధికారులు సమయ పాలన పాటించాలి అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి లను పెంచాలి అని అన్నారు. గర్భిణీలకు అన్ని డాక్టర్ పరీక్షలు, రక్త పరీక్షలు , స్కానింగ్ , ప్రసూతి ఉచితంగా చేస్తారు, డబ్బు ఖర్చు మిగులుతుంది అని ప్రజలకు తెలియ జేయాలి అని అన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత శక్తి “ఒరేయ్ సంజయ్ బంజేయ్ రా గంజాయి” షార్ట్ ఫిలిం ను అభినందించిన పోలీసు అధికారులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూలై:01




నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సారథ్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు శాఖ విస్తృతంగా, విరాటమైన కార్యాచరణను కొనసాగిస్తోంది.“గంజాయి రహిత నల్గొండ జిల్లా”గా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత, మరియు ప్రజలలో మన్నించదగిన చైతన్యాన్ని తీసుకువస్తున్నామంటే, దానికి కారణం %-% నల్గొండ పోలీసు విభాగం చూపిస్తున్న కట్టుదిట్టమైన కృషి అని పలువురు ప్రశంసిస్తున్నారు. నల్లగొండ పోలీసులు తమ సామాజిక బాధ్యతను కళ, అవగాహన, చట్టపరమైన చర్యలతో కలిపి తీసుకెళ్తున్న విధానం, రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. అదే విధంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరిస్తూ, అవగాహన సృష్టించేందుకు నల్లమల రాగం బృందం రూపొందించిన “ఒరేయ్ సంజయ్ బంజేయ్ రా గంజాయి” అనే పాట రూపంలోని షార్ట్ ఫిలిం సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. ఈ సృజనాత్మక ప్రయత్నాన్ని నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి స్వయంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,“ఇలాంటి పాటల ద్వారా యువతలో చైతన్యం పెంచటం మాదకద్రవ్యాల నిర్మూలనలో కీలకంగా నిలుస్తుంది. నల్లమల రాగం బృందానికి నా శుభాకాంక్షలు,” అని చెప్పారు.అదే విధంగా,నల్గొండ వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,“సమాజంలో మార్పు తెచ్చే శక్తి యువత చేతిలో ఉంది. ఇటువంటి చైతన్యదాయక కార్యక్రమాలలో యువత ముందుంటేనే ఒక మత్తు-రహిత భవిష్యత్తు సాధ్యమవుతుంది,” అని అభిప్రాయపడ్డారు.ఇలాంటి కళాత్మక విన్యాసాలు మానవ విలువలను చాటడమే కాకుండా, యువతను మేల్కొలిపే శక్తిగా మారతాయి. నల్లగొండ యువత ఈ ప్రయోగంతో సమాజానికి ఒక గొప్ప సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ మహేష్ , డైరెక్టర్ శివరాం, లింగస్వామి బ్లైండ్ సింగర్ మాల , అనిత ,కొంగరి రమేష్, రాము, కురుమయ్య ,యాదయ్య, తిరుపతయ్య ,జంగయ్య ,కోటేష్ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు రాజు, రాము, సంకటి వీరేశం, యోగి సేవా భారతి సభ్యులు శిరీష్ కుమార్ భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తవారింటి వేధింపులు భరించలేక మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూలై 1 :



రాయపర్తి గ్రామానికి చెందిన మహిళను అత్తవారింటి కుటుంబ సభ్యులు మానసికంగా వేధించడంతో ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. బాధితురాలు మేనమామ గొడుగుల సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం మేనకోడలైన కోమలను రాయపర్తి గ్రామానికి చెందిన మచ్చ సైదులుతో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిపించినట్లు తెలిపారు. అనారోగ్య కారణాలతో ఆయన మరణించినట్లు తెలిపారు. అప్పటినుండి కోమల తల్లి గారి నివాసమైన శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. వివాహ సమయంలో ఇచ్చిన వరకట్నం డబ్బుల గురించి పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా, 10 లక్షల రూ, లు జనవరిలో ఇచ్చేటట్లు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఆ డబ్బులు అడిగితే కోమల ఆడబిడ్డలు వారి భర్తలు నీ భర్త చనిపోయాడు నీవు కూడా చనిపో, ఆ డబ్బులు మాకైనా మిగులుతాయి అంటూ నానా బూతులు తిట్టడంతో మనస్తాపం చెంది కోమల జూన్ 30వ, తేదీన పురుగుల మందు తాగినట్లు తెలిపారు. వెంటనే ఆమెను 108 లో పరకాల లోని సివిల్ ఆస్పత్రిలో చేర్పించడం జరిగిందని తెలిపారు. మానసికంగా వేధించిన శ్రీలత, మున్న, శ్రీనివాస్, అనిల్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సుదర్శన్ తెలిపారు. అదేవిధంగా వరకట్నం డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. పోలీస్ అధికారులు స్పందించి కోమలకు న్యాయం చేయాలని కోరారు. కాగా బాధితురాలని పలువురు రాజకీయ నాయకులు పరామర్శించారు.

# ప్రజా పరిషత్ కార్యాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు...జడ్పీ సీఈఓ కే.నరేందర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం



జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఫేషియల్ రికగ్నైన్షన్ హాజరు ( బయోమెట్రిక్ అటెండెన్స్ ) విధానం అమలు చేస్తున్నట్లు జడ్పీ సీఈఓ కే. నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సమయపాలన, విధుల్లో పారదర్శకతకు ఫేసియల్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని అమలు చేయాలని పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ ఉపాధి కల్పన సంచాలకులు జి. సృజన జారీ చేసిన ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన పరికరాలు కోనుగోలు చేసి ఆయా మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములకు పంపించామని అన్నారు. విధులకు హాజరు, ఇంటికి వెళ్ళే సమయాల్లో ఉద్యోగులు సిబ్బంది అంతా బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉంటుందని, దీంతో ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసే అవకాశము ఉంటుందని ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టిపిటిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్, (జులై 01)సూర్యాపేట:



తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. డా. బి.సి. రాయ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డా. జి.ఎస్. రాయ్ సేవలను స్మరించుకున్నారు.జిల్లా అధ్యక్షులు జే. నరసింహారావు మాట్లాడుతూ: “వైద్య రంగాన్ని బలపరిచే దిశగా బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించాలి. గ్రామీణ పేదల కోసం వైద్య శిబిరాలు కొనసాగాలి” అని తెలిపారు.జూనియర్ డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా సామాజిక ఉద్యమకారుడు స్కైలాబ్ గారు పాల్గొని డాక్టర్ల సేవలపై ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:పృథ్వీ కల్యాణ్, జునైద్, అక్బర్, సామ నిఖిలేశ్వర్ రావు, ఆదిత్య, అనిరుధ్, అఖిల్ రాథోడ్జె నర్సి0హరావు..జిల్లా అధ్యక్షుడుటిపిటిఎల్ఎఫ్ జిల్లా కమిటీ %-% సూర్యాపేట

## జూలై 13 లోపు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలి...

జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అందించనున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు జూలై 13 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని సమస్త యాజమాన్యములలోని ప్రధానోపాద్యాయులు/ఉపాధ్యాయులకు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందుటకు గాను జూలై 13 లోపు ఆన్ లైన్ '%ష్ట్రజూ://ఱఞఅశీఱఖ్రీఝఝతీఎరశ్‌ఝఎష్ట్రవతీం.వఎబఝ్‌ఱశీఅ.స్త్రశీఙ.ఱఅ%' అనే వెబ్ సైట్ లో నమోదు చేసుకోని అట్టి (2) ప్రతిపాదనలను సంబంధిత ధృవపత్రాలతో జిల్లా విద్య శాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జర్నలిస్ట్ సాంబయ్య గౌడ్ ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు

ప్రజా గొంతుక ప్రతినిధి /హనుమకొండ జూలై 1 :

కాజీపేట మనం దినపత్రిక విలేఖరి గౌని సాంబయ్య గౌడ్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్ )హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి దామర వెంకటేష్, ఆంధ్రప్రభ కాజీపేట విలేకరి శ్యామ్ మంగళవారం రోజున ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల మహబూబాబాద్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సాంబయ్య గౌడ్ త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆశా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న జర్నలిస్టుల మరణాలపై ఆందోళన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు వెంటనే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని మరణించిన జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించి వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు ఉచిత చికిత్స అందించేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



## కోరుట్ల త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం అమ్మవారికి బోనాలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా సోమవారం రోజున అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు.ఉదయం అమ్మవారికి పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించారు.డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు భక్తులు వచ్చి తమ కోర్కెలు తీర్చాలని కోరుకున్న భక్తుల కోరికలు తీర్చిన అమ్మవారికి భక్తితో నైవేద్యంగా బోనం సమర్పించుకున్నారు.కోరుట్ల పట్టణంలో పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్ కోశాధికారి అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రతి నెలా మంథని ఎం.సి.హెచ్ లో కనీసం 25 ప్రసవాలు జరగాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలని , మంథని ప్రాంతంలో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత ఇంప్రూవ్ కావాల్సి ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు పై సంబంధిత వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పని తీరు చాలా ఇంప్రూవ్ చేసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో మొత్తం 14 వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ ప్రజల నుంచి వైద్యులు అందుబాటులో ఉండటం లేదు అనే ఫిర్యాదులు వస్తున్నాయని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం, సిసి కేమేరాల ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని ఆసుపత్రి నుంచి అధికంగా రిఫరల్ కేసులు రాకుండా చూడాలని, అత్యవసర క్రిటికల్ కేసులను మాత్రమే పెద్దపల్లి, గోదావరిఖని కు రిఫర్ చేయాలని అన్నారు. మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో నెలకు 25 ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల వారిగా గర్భిణీ స్త్రీల ను ట్రాక్ చేస్తూ ప్రసవం కోసం మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. ప్రసవాల తర్వాత అవసరమైన పోస్ట్ ఆపరేటివ్ కేర్ సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం అవసరమైన వార్మర్, ఇతర పరికరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. సి.హెచ్.సి మంథని లో ఔట్ పేషెంట్ సేవలు పెరగాలని, వైద్యులు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, ఇతర సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ రోగులను సరిగ్గా రిసివ్ చేసుకుంటూ మెరుగైన వైద్యం అందిస్తే ప్రజల్లో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది సెలవుల మంజూరు ప్రణాళిక ప్రకారం జారీ చేయాలని, జూలై నెలలో స్పష్టమైన మార్పు చూపించాలని అన్నారు ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డి.సి.హెచ్.ఓ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వర్షాకాలం త్రాగునీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జిల్లాలో చేపట్టిన పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.అంతర్గం, పాలకుర్తి, మంథని, కమాన్ పూర్, ముత్తారం, రామగిరి మండలాల్లోని గ్రామాల్లో పెండింగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనులకు సంబంధించి చేపట్టిన పనుల పురోగతి వివరాలను కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో పెండింగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనుల పూర్తి కు దృష్టి సారించాలని అన్నారు. ఫిబ్రవరి నెలలో మంజూరు చేసిన ఇంట్రా పనులు ఇంకా పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజులలో ఇండ్లకు పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు చేరేలా చూడాలని అన్నారు.కాంట్రాక్టర్ లో వెంటపడి పనులు త్వరగా అయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు పనుల పురోగతి పై ఇంజనీరింగ్ అధికారులు రివ్యూ చేపట్టాలని అన్నారు. మంథని ప్రాంతంలో త్రాగునీటి సరఫరా లో ఉన్న ఇబ్బందులు గురించి గ్రామాల వారీగా నివేదిక తయారుచేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా కాకుండా పాత గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల ద్వారా ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల జాబితా తయారు చేసి వాటి పునరుద్ధరణ అవకాశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు.వర్షాకాలం నాలుగు నెలల పాటు నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అన్నారు. గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ ఓవర్ హెడ్ నీటి ట్యాంకులను ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. డ్రైనేజీ సమీపంలో ఉన్న త్రాగునీటి లైన్ల భారీ వర్షాల సమయంలో మిక్స్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టల్స్ లకు సమృద్ధిగా త్రాగునీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి సంక్షేమ హాస్టల్ వద్ద త్రాగునీటి సరఫరా పరిస్థితులను మిషన్ భగీరథ అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు నీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో డాక్టర్స్ డే

డాక్టర్ షేక్ హమీద్ ప్రజాగొంతుక,చౌడాపూర్:

మండల కేంద్రంలో మంగళవారం హమీద్ క్లినిక్ హాస్పిటల్లో కేక్ కటింగ్ చేసి డాక్టర్స్ డే దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్.షేక్ హమీద్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కొరకు పాటుపడాలని అన్నారు.వైద్యులు కనిపించే ప్రత్యక్ష దైవాలని చెప్పారు.రోడ్డు ప్రమాదాలు సంభవించినా,అత్యవసర పరిస్థితుల్లో రోగులు లేక వ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే హాస్పిటల్‌కు వెళ్లి వైద్యులను సంప్రదించాలన్నారు.మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరు మారాలన్నారు.మారుమూల గ్రామాలు, పల్లెలు,తండాల్లో కొంతమంది అజ్ఞానంతో ఇంకా నాటు వైద్యం తీసుకుంటున్నారని,దీనివల్ల ప్రాణాలకే ప్రమాదం సంభవిస్తుందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం కేటాయించిన 108 వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ హమీద్, నర్సులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## జెల్ పల్లి మున్సిపల్ కార్మికులకు ఘనంగా సన్మానం

పదవి విరమణ కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ సూపర్వైజర్ బి కుమార్ మరియు శానిటైజర్ ఆఫీసర్ శీను కార్మికులను సన్మానించారు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో... మున్సిపల్ కార్మికులుగా గత 20 ఏళ్లుగా సేవలందించిన జల్ పల్లి గ్రామానికి చెందిన యంజాల పోచమ్మ.జామ నరసమ్మ. వై అమృత. మంద పెంటయ్య.. వీళ్ళందరికీ వయసు 60 ఏళ్ళు పూర్తి కావడంతో జల్ పల్లి గ్రామం మరాఠా భవన్ లో మున్సిపల్ సూపర్వైజర్ బి కుమార్ శానిటైజర్ ఆఫీసర్ శ్రీను ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు.వై జయమ్మ.ఏ అరుణమ్మ. జామా భూదేవి. వై అండాలు. ఎం పద్మ.వై లలిత. సంధ్య.వై సమంత.జి యాదమ్మ. వై హేమలత. బి సురేష్. జామ బాలకృష్ణ.గణేష్.వై కుమార్.రవి,వై శివకుమార్ మరియు వార్డు ఆఫీసర్ పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 02 జులై 2025

# సీనియర్ కెమెరామెన్ రాము మృతికి"టిడబ్ల్యూజెఎఫ్"సంతాపం

ప్రజా గొంతుక ప్రతినిధి / హనుమకొండ జులై 1 :



సీనియర్ కెమెరామెన్ రాము గత 16 సంవత్సరాలుగా ఎన్టీవీ కెమెరామెన్ నుండి సుపరిచితుడురాము ఆఫీస్ లోనే గుండె పోటుతో మృతిచెందటం బాధాకరం మొన్నటికి మొన్న దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గుండె పోటుతో మృతి ఘటన మరవక ముందే మరో కెమెరామెన్ జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచింది. రాము ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్)బొక్క దయాసాగర్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తోపాటు హనుమకొండజిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ తదితరులు సంతాపం తెలిపారు

# బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు..

పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





జులై 1 నుండి 31-07-2025 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్-%శ×% నిర్వహణ గురించి రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ పెద్దపల్లి జిల్లా ఆపరేషన్ ముస్కాన్-%శ×% టీమ్ పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు తో డిసిపి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ. గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్ పై నిఘా ఉంచాలి. గతంలో రెస్క్యూ చేసిన పిల్లల యొక్క పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలి. స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని మరల స్కూల్ లలో చేర్పించాలి అదేవిధంగా ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లల ను గుర్తించి వారిని సంబందిత హాస్పిటల్లో చేర్పించి పరిక్షలు నిర్వహించి, చికిత్స అందేలా చూడాలి. ప్రతి షాప్స్ వద్ద "నో చైల్డ్ %ఝఎశిబతీ% అర్ ఎంప్లాయడ్ హియర్ " బోర్డ్స్ ఏర్పాటు చేపించాలి. బాల్య వివాహాల చేయడం నేరం. బాల్య వివాహలపై అవగాహన కల్పించాలి. 18 సంవత్సరాల లోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలొ పని చేసిన, పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం చేయాలని అన్నారు వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన తప్పిపోయిన మరియు గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి "దర్పహన్" అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకొంటామని, ఆపరేషన్ ముస్కాన్ -%శ×% లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్-%శ×% నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, తప్పిపోయిన, వదిలివేయబడిన, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, 112, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని డీసీపీ తెలిపారు.ఈ సమావేశంలో రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఎస్ఐ దివ్య, శైలజ, వేణు గోపాల్, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శ్రీధర్, జి. చంద్రయ్య, ఎంఈఓ రామగుండం, శ్యామ్ సుందర్ సి డబ్ల్యూ సి మెంబెర్, డాక్టర్ రాజమౌళి ప్రోగ్రాం ఆఫీసర్, రవీందర్ ఎల్వో మంథని,బి డబ్ల్యు ఓ వేణు, డీసీపీవో జితేందర్, సిడబ్ల్యుసి మెంబర్ సుమలత, ఉమాదేవి సిహెచ్ఎల్ కోఆర్డినేటర్, డబ్ల్యూ సి డి శ్యామల, శారదా ఏవో, డీఈవో ఆఫీస్, హేమలత, పెద్దపల్లి, శ్రీనాథ్, ఆఫీస్ పెద్దపల్లి, ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆనవాయితీగా.. పీర్ల పండుగ

# భక్తి శ్రద్ధలతో పీర్ల పండుగ

నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రంలో అతిపెద్ద పండుగ పీర్ల కొట్టంలో కొలువు తీరిన పీర్లు (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూలై:01



పండగ వైభవాన్నిచూడడానిక నందికొండ ప్రజల ఆసక్తినాగార్జునసాగర్ ప్రపంచక పర్యటన కేంద్రం లో ధూంధాంగా జరుపుకునే అతి పెద్ద పండుగ పీర్ల పండుగ, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగను హిందూ, ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణంలో భాగంగా వచ్చిన జానయ్య కుటుంబం సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది ఇంత ఘనంగా జరుపుకునే మోహర్రం పండుగ నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ నందికొండ లోఇంత వైభవంగా నిర్వహించే పండుగను చూడడానికి చుట్టు పక్కల గ్రామస్తులకే కాకుండా బంధువులు సైతం పెద్దగా వస్తుంటారు. దీంతో గ్రామంలో వారం రోజుల పాటు పండుగ వాతా వరణం నెలకొంటుంది.ప్రతి ఏటా ఆనవాయితీగా%ౌ%నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ లో పెద్దగా ముస్లిం కులస్తులు పెద్దగా లేకపోయినప్పటికీ పీర్ల పండగను కులమతాలకు అతీతంగా కాలనీ వాసులు నేటికి అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది ఆనావాయితీగా కాలనీలు ఏకమై బీసీ కాలనీ నడిబొడ్డున ఉన్న పీర్ల కొట్టంలో ఎక్కడా లేని విధంగా పీర్లను ప్రతిష్ఠిస్తారు. మోహర్రం మాసంలో పుణ్యం కలుగాలని కోరుకుంటూ కొత్తమంది భక్తులు పది రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపడతారునాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పెద్ద ఎత్తున వారం రోజుల పాటు రాత్రి వేళలలో డప్పు దరువులు, జానపద గేయాలు పాడుతూ అలువా ఆటను ఆడుతారు. ఆలువా ఆటను చూడడానికి ఊరి జనమంతా తరలివచ్చి గంటల తర బడి ఆసక్తిగా తిలకిస్తారు. డప్పు చప్పుళ్ల మధ్య పీర్లను ఊరేగింపుగా ఇంటింటికీ తిరుగగా ఊదు, దట్టీలు, మలీద ముద్దలు, బెల్లం, కానుకలు సమర్పించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. ప్రధాన వీధుల్లో మేళ తాళాల మధ్య పీర్లను ఊరేగించి సమీప లో నిమజ్జనం చేస్తారు. ఉత్సవాల ముగింపు కార్యక్రమం రోజున ఏలాంటి బేదాభిప్రాయాలు లేకుండా కులమతాలకు అతీతంగా జనజాతరలా కొనసాగుతుంది.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే

# కాంగ్రెస్ ప్రభుత్వ విధానం...

## 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా...ఎమ్మెల్యే విజయ రమణారావు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామంలో, శివారు గ్రామం గాంధీనగర్ లో మంగళవారం ఇందిర ఇండ్లకు ముగ్గులు పోశారు. ?33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అలాగే, నరసయ్య పల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో నరసయ్య పల్లి, శివారు గ్రామం గాంధీనగర్, బొంతకుంటపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ ను అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బషీర్, ఎంపీడీఓ దివ్య దర్శన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ప్రభుత్వ అధికారులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మరియు ,దానాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, జూపెల్లి తిరుమల్ రావు,పన్నాల రాములు,వేగోళం అబ్బాయి గౌడ్, సందీప్ రావు బ్లమూరి వెంకటరమణ రావు, భూచ్చి రెడ్డి, కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలి...




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ రీజనల్ సెంటర్ ను నిరుద్యోగ యువతీ యువకులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగ అవకాశాలను యువతకు అందించడంలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ కనౌలెడ్జి) ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని, యువత భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఈ అవకాశాన్ని వాడుకోవాలని, టాస్క్ ద్వారా వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ప్లేస్మెంట్ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు.ఈ రోజు టాలీ విత్ జీఎస్టీ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు టాస్క్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిందని , కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన యువతకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. టాస్క్ ద్వారా అందించే కోర్సులు విద్యార్థులకి ఉద్యోగ అవకాశాలు పొందడంలో మేలైన మద్దతుగా నిలుస్తుందని అన్నారు.నిరుద్యోగ యువతీ యువకులు టాస్క్ అందించే శిక్షణా కార్యక్రమాలలో పాల్గొని, మీ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పోందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# పెద్దపల్లి చిరువ్యాపారులకు అవగాహన కార్యక్రమం..




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో స్ట్రీట్ వెండర్స్ (చిరువ్యాపారులు)మరియు మెప్మా ఆర్పీలతో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ,, పెద్దపల్లి పట్టణంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ ప్రజల సహకారంతో అన్ని వార్డులో మరియు మెయిన్ చౌరస్తాలో రోడ్లు మురికాలువలతో అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది అని చిరువ్యాపారులు రోడ్లపై తోపుడు బండ్లు,ఇతరత్రా వ్యాపారం చేస్తూ రాకపోకలకు ఇబ్బంది జరుగుతుంది అని అన్నారు. దయచేసి మీకు కేటాయించిన స్థలంలో వ్యాపారం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి పట్టణంలో వ్యాపారం రద్దీగా ఉన్న పరిసరాలను రెడ్,బ్లూ,గ్రీన్ జోన్ల్ గా విభజించడం జరుగుతుంది అని అన్నారు. చిరువ్యాపారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి 50,000 తీసుకున్న రుణాలను చెల్లించి తిరిగి 1 లక్ష నుండి 5 లక్షల వరకు రుణాలు పొందవచ్చని అన్నారు. ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో పెరుగుతున్న జనాభా అనుకూలంగా ట్రాఫిక్ సమస్య చాల ఏర్పడుతుందని ట్రాఫిక్ సమస్యకు పెద్దపల్లి పట్టణంలోని ప్రతి వ్యాపారి చిరు వ్యాపారులు ట్రాఫిక్ పోలీసు వారికి సహకరించాలని అన్నారు, చిరు వ్యాపారులు రోడ్డుపై బండ్లు ఇతరత్రా సామాన్లు పెట్టి విక్రయించడం వల్ల కొనుగోలుదారులు వారి వాహనాలను రోడ్లపై నిలపడం జరుగుతుందని ప్రతి ఒక్క వ్యాపారి మున్సిపల్ వారు సూచించిన మేరకు రోడ్డుకు లోపల వ్యాపారం సాగించాలని అన్నారు, ట్రాఫిక్ పోలీసు వారు నిర్దేశించిన ప్రాంతంలో వాహనాలు పార్కింగ్ చేయాలని ఇష్టానుసారంగా రోడ్లపై పార్కింగ్ చేసినచో జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు, ఈకార్యక్రమంలో మున్సిపల్ టీపీబో కిరణ్,మెప్మా టీఎంసీ స్వప్న మెప్మా ఆర్పీలు,ఓబీలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# వైద్యుల సేవలు వెలకట్టలేనివి

# కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 01 (ప్రజాగొంతుక) : తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజారోగ్యం కోసం తమ కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమాదీపిక, డాక్టర్ జోష్ణ, మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుభాష్, మహేష్ చారీ, తుకారాం, పెంటయ్య, గౌతమ్, కృష్ణ, షైబాజ్, ముంతాజ్ బేగం, మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా వైద్యుల దినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 01 (ప్రజాగొంతుక) : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు హైదరాబాదు డాక్టర్స్ ఫోరం సంయుక్తంగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలోని ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్ విభాగపు కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ %దీ. జ%. రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య %దీ. జీ%. రావు మరియు డాక్టర్ రవి ఆండ్ర్యూస్, అపోలో హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగాధిపతులు హాజరై మాట్లాడుతూ " మన దేశంలో 1991జూలై 1వ తేదీ నుండి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం బిసి రాయ్ జన్మదినాన్ని ఒక ప్రత్యేకమైన నినాదంతో వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తుంది.మధ్యతరగతి వారికి మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలి" అని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య సంరక్షణపై అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి చుట్టు ప్రక్కల గల వివిధ ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్స్ లో పనిచేస్తున్న 35 మంది వైద్యులకు డాక్టర్ బిసి రాయ్ పురస్కారాలు ( శాలువ, జ్ఞాపిక, పగిడి ) అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం షేక్ హమీద్ పటేల్ గారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దివేష్ నిగమ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కెప్టెన్ రవీంద్రకుమార్, ప్రొఫెసర్ చక్రవర్తి, డాక్టర్ రాజేష్ రెడ్డి (సిటిజన్ హాస్పిటల్), యూనివర్శిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, వివిధ హాస్పిటల్స్ ప్రతినిధులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విజయలక్ష్మి, జనార్ధన్, సిహెచ్ . వెంకటేశ్వరరావు, జివి రావు, శివరామకృష్ణ, బాలరాజు, ఉమా చంద్రశేఖర్, వాణి సాంబశివరావు, ఎల్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 01 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులను అభివృద్ధి చేస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, %×+ఖూ, ఎణఖీజ% బ్యాంక్ ల వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని నాయనమ్మ కుంట సుందరికరణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఇరిగేషన్ అధికారుల తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని, ఏఈ పావని, ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.